డిసెంబర్ 2004  Rs. 12 /-

చందమామ

జీ-మేన్
సాహసకృత్యాలను
ఈ సంచికలో చదవండి

G-man

A NEW YEAR GIFT

FOR OUR SUBSCRIBERS

OF CHANDAMAMA IN 13 LANGUAGES


A gift that will reach your dear one month after month for a whole year!

JUNIOR CHANDAMAMA

WITH SUBSTANTIAL SAVING

ONLY
Rs. 100
as against Rs. 144**
(This offer is for only a limited period)

Fill up the coupon below



GIFT SUBSCRIPTION FOR JUNIOR CHANDAMAMA

☐ I/My child/Ward is a subscriber of Chandamama,
Subscription No. .... Language ....

For subscription number, see address label on envelope

I wish to give a one-year GIFT subscription for JUNIOR CHANDAMAMA to :

Name : .... (child / grown-up)

Home address : ....

.... PIN CODE : ....

Please ATTACH the label below on the FIRST COPY. I am enclosing DD / Cheque No. ....

on .... Bank for Rs. 100 (add Rs. 50 on outstation cheques) / M.O.

Receipt No. .... issued by .... P. O.

Signature

** THIS OFFER CLOSES ON JANUARY 31, 2005
* All payments in favour of Chandamama India Ltd., 82 Defence Officers Colony, Ekkaduthangal, Chennai - 600097.

This is a GIFT Subscription, with love from

....

Town / City ....

PARLE™

Fun Center™

Cream Biscuits

What games are the Fun Centre sporty characters playing?

Butterscotch

Bourbon

Milk

Strawberry

G	N	I	L	C	Y	C	C	O	Y
I	N	G	F	O	L	C	A	B	E
F	O	O	T	B	A	L	L	I	T
L	O	P	E	S	T	M	I	N	Z
Q	U	G	N	I	T	A	K	S	T
L	M	C	N	D	A	G	H	I	B
A	C	R	I	C	K	E	T	L	C
P	Q	E	S	M	O	C	E	T	E
A	S	T	E	R	B	I	N	T	E
B	A	S	K	E	T	B	A	L	L

Unscramble these words to find the new exciting flavours of Parle Fun Center


U B O O R E

H R T T O

W R R R S

K I M L







Enlarge the drawing in the space provided below.





R B N

O B T S U C E C

S A B Y T E









చందమామ

సంపుటి: 111 డిసెంబర్ 2004 సంచిక:6

ఈ నెల విశేషాలు



భల్లూక మాంత్రికుడు - 14

13



చంద్రన్న ఋణం (జే.క)

19



పాటపాడే బంగారుపక్షి!

విదేశ పూర్వగాథలు (ఇరాక్)

25



విష్ణు కథ - 12

49



ఈ సంచికలో...

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20

Remittances in favour of
Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail :
subscription@chandamama.org

చందా

ఎయిర్‌మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: **900**

ఇండియాలో బుక్‌పోస్ట్‌ద్వారా రూ. **144.00**

చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ 'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

జీవితానికి పునాది!

డిసెంబర్ నెలలో ప్రపంచ ఎయిడ్స్ దినం, బానిసత్వ నిర్మూలన దినం, వికలాంగుల దినం, మానవహక్కుల దినోత్సవం, అంతర్జాతీయ ప్రవాసుల దినం అంటూ పలు అంతర్జాతీయ దినోత్సవాలను జరుపుకుంటున్నాం.

మానవహక్కులను కాపాడడం; ప్రతి ఒక్కరూ తమ కనీస అవసరాలను సమకూర్చుకుంటూ, సగౌరవంగా జీవించడానికి అనువైన పరిస్థితులను కల్పించడంతో పాటు, తమ వాళ్ళందరూ ప్రశాంతంగా జీవిస్తున్నారన్న విశ్వాసాన్ని అందరిలో కల్గించడమే ఈ దినోత్సవాల ఉమ్మడి లక్ష్యం!

అలాంటి ఆదర్శ పరిస్థితులు హఠాత్తుగా ఏర్పడవన్న సంగతి అందరికీ తెలిసినదే. అందుకు ఎంతో పాటు పడాలి. సంఘ సేవా శాఖల ద్వారా ప్రభుత్వాలు చేపట్టే సేవా పథకాలు విజయవంతం కావాలంటే - స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవతా దృక్పథం కల వ్యక్తులు కలిసికట్టుగా కృషి చేయాలి.

ఇలాంటి సంస్థలు - వివిధ కారణాలవల్ల బడికి వెళ్ళలేని పసిపిల్లలకు ప్రాథమిక విద్యను నేర్పే పథకంతో సేవా కార్యక్రమాలను ప్రారంభిస్తున్నాయి. అలాంటి పిల్లలకు విద్యనందివ్వగలిగితే సగం సమస్య పరిష్కారమైనట్టే. ఎందుకంటే ఏది సాధించాలన్నా విద్య చాలా అవసరం. విద్య జీవితానికి పునాదివంటిది.

బాలబాలికలకు విద్యనేర్పడం చాలా నిరాడంబరంగా ప్రారంభించి, ఈ దిశలో త్వరిత ప్రగతిని సాధించిన సంస్థలు మనదేశంలో చాలా ఉన్నాయి. సరికొత్త బోధనా పద్ధతులను అనుసరించడమే ఈ విజయానికి ముఖ్యకారణం.

సంవత్సరం ముగుస్తున్న ఈ తరుణంలో బాలబాలికలందరూ బడికి రావాలనీ, బాగా చదువుకోవాలనీ మనసారా కోరుకుందాం. అది సాకారం కావడానికి మనవంతు కృషిచేద్దాం.

సంపాదకుడు : **విశ్వం**





రాజబంధు దుఃఖం

ఒకానొకప్పుడు విశాలదేశంలో, రాజధానికి ఇరవైఆవు డల దూ రంలో ఉన్న వు హానగరం ఆదర్శవంతంగా విలసిల్లు తూ ండేది. దేశవు ంతటా కరువు వొచ్చినా, వు హానగరం వూ త్రం సు భి క్షంగా ఉండేది. అక్కడి భూ వు లు సారవంతమైనవని కొందరంటారు. అక్కడి ప్రజ లు ఉత్త వు లని కొందరంటారు. అయి తే, నగర సౌభాగ్యానికి కారణం వు హా నగరానికి పాలకుడైన బావు శంకరు డని అందరూ అంటారు.


బావు శంకరు డు సకల శాస్త్రాలూ చది వాడు. ఏ ఆర్భాటాలూ లేకుండా జీవించడం అతడికి ఇష్టం. తనకోసవు ని ఉన్న రాజభవ నంలో కాక, నగర పౌరు ల వు ధ్య ఒక చిన్న ఇంట్లో తన కుటు ంబంతో ఉండేవాడు. రాజ భవనంలో నగర పాలనకు సంబంధించిన వ్యవహారాలు చూ డడానికి పగలు వూ త్రమే గడిపేవాడు. సావూ న్యులతో సావూ న్యుడిలా కలిసిపోయి వారి సవు స్యలను తెలు సు కుని తగిన విధంగా పరిష్కరించేవాడు.

నగరంలో అందరూ బావు శంకరు డంటే ఇష్టపడేవారు - ఒక్క రాజబంధు తప్ప. రాజబంధు పేరు కు తగ్గట్లే, రాజుగారికి దూ రపుబంధు వూ అతడు వు హానగరంలోనే పుట్టి పెరిగాడు. వారసత్వంగా వచ్చిన ఆస్తితోనే కూర్చుని తిన్నా తరతరాలు గడిచిపోతు ంది. ఎంత ఆస్తివున్నా వైభవం పెరుగుతుందే తప్ప, పేరు ప్రతిష్ఠలలో వెనుకబడేవున్నానని అతడు తరచు గా బాధపడు తూ ండేవాడు.

రాజబంధు భార్య రాణిబంధు. ఆమె రాణిగారికి దూ రపుబంధు వూ ఒక రోజున ఆ భార్యా భర్తలిద్దరూ కలిసి పేరు ప్రతిష్ఠల గు రించి వూ ట్లాడు కున్నారు. పేరు ప్రతిష్ఠల కోసం ఏం చేయూ లా అని చాలాసేపు ఆలో చించారు.

''దానధర్మాలకు పేరు పొందిన శిబి, యు యా తి, బలిలాంటివాళ్ళందరూ కూడా చక్రవర్తులే! దానగు ణంలో తనకు తనేసాటి అనిపేరు పొందిన కర్ణు డు కూడా అంగరాజు అయినాకే చెప్పుకోతగ్గ గుర్తింపు పొందాడు.

జొన్నలగడ్డ రామలక్ష్మి



అంటే–పేర్ు ప్రతిష్ఠలకు పదవి అవసరం ఎంతైనా మూది!'' అన్నాడు రాజబంధు, భార్యతో.

రాణిబంధు కొద్దిసేపు ఆలోచించి, ''పదవి లేనప్పుడు రాని పేరు పదవిరాగానే ఎందుకు వస్తుంది? పదవి లేకుండా పేరు సంపాదించినవారు మాత్రం లేరా?'' అన్నది.

అందుకు రాజబంధు నవ్వి, ''స్వయం ప్రతిభవున్న మహాను భావులకు, ఏ పదవీ లేకున్నా పేరు వస్తుంది. మనకు స్వయం ప్రతిభమూదికానీ, మనం మహాను భావులం కాదు. మనవంటి వారికి పేరు రావాలంటే పదవిమూడాలి. కాబట్టి మనవిద్దరం వెళ్ళి రాజునూ, రాణినీ కలుసుకుని మహానగర పాలకుడిగా నన్ను నియమించమని కోరాలి. వాళ్ళు మన కోరికను కాదనరనే నా నమ్మకం,'' అన్నాడు.


రాణిబంధు సరేనన్నది. అప్పుడా దంపతులిద్దరూ రాజధానికి వెళ్ళి రాజునూ, రాణినీ కలుసుకుని, తమ కోరిక గురించి చెప్పారు.

ఇది విన్న రాజు ఆలోచనలో పడి, ''నిన్ను మహానగరానికి పాలకుడిగా చేయడానికి నాకేమీ అభ్యంతరంలేదు. అయితే, మహానగరం ఆదర్శమైనంగా వర్ధిల్లుతున్నది. అందుక్కారణం, ఇప్పటి నగర పాలకుడు–సామ శంకరుడని అంతా అంటున్నారు. అతణ్ణి పదవిలోంచి తప్పించడం న్యాయం కాదు కదా!'' అన్నాడు రాజబంధుతో.

దానికి రాజబంధు, ''ప్రభూ! మహానగరం సుభిక్షంగా మూడడానికి కారణం, ఆ నగర పౌరుల సమిష్టి కృషి. అది తెలియక అంతా –సామ శంకరుణ్ణి పొగుడుతున్నారు. ఆ పొగడ్తలు ఏదశకు చేరుకున్నాయంటే–సామ శంకరుడే విశాలదేశమేలాజ్యేతే బాగుంటుందని, ఇప్పటికే కొందరంటున్నారు. అతడి పేరు ప్రతిష్ఠలను అదుపు చెయ్యకపోతే, మీ సింహాసనానికే ముప్పు రాగలదు,'' అంటూ రాజును హెచ్చరించాడు.

రాజుకు–సామ శంకరుడివల్ల తన సింహాసనానికి ముప్పురాగలదన్న అనుమానం అంతవరకూ లేదు. రాజబంధు మాటలాయనను కలవరపెర్చాయి. రాణి కూడా రాజబంధు మాటల ప్రభావంలో మూడడంవల్ల, ''సామ శంకరుణ్ణి పదవి నుంచి తప్పించడం అన్ని విధాలా శ్రేయస్కరం,'' అన్నది.

ఆలోచించగా, ఆలోచించగా రాజుకూ, రాణికీ ఒక ఉపాయం తట్టింది. వారు వెంటనే ఒక దూతను మహానగరానికి పంపారు. ఆ



ధూ త,ాబావు శంకర్రు డితో, ''వీ పాలనలో వు హానగరం ఎంతో పిహోభివ ద్ధిని సాధిం చింది. దేశం కూడా అలాంటి పిహోభివ ద్ధి సాధించడానికి, వు న రాజుగార్రు వీ సాయ్రు ం కోర్రు తు న్నార్రు . వీ ర్రు రాజుగారికి సిలహా దార్రు గా మూడాలి. వీ స్థానంలో ఇక్కడ రాజ బంధు నగరపాలకుధ్రు గా మూటాధ్రు ,'' అని చెప్పాడు.

ఈ విధంగా రాజబంధు వు హానగరానికి పాలకుడయ్యా ్యధ్రు . అ తధ్రు తన చు ట్టూ తిరుగుతూ పొగడ్తలతో ముంచెత్తే వాళ్ళను చేరదీస్తూ, తన గ్రు రించి గొప్పిగా ప్రిచారం చేయ్రు ంచసాగాధ్రు . దానివల్ల రాజబంధు కు గతంలో ఎర్రు గసిాబర్రు ప్రితిష్ఠిలు వచ్చాయ్రు .

ఇక,ాబావు శంకర్రు ధ్రు రాజధాని చేరాధ్రు . అనేక విషియూ ల్లో రాజు, ఆయ్రు న సిలహాలు తీసు కుని అవు లు చేశాధ్రు . ఆ కారణంగా, విశాల దేశం వు రింత సి భిˊవృూ , సి సింపి న్నవృూ అయ్రు ంది.


అలా రెండు సంవత్సరాలు గడిచాక, ఒక చిత్రం జరిగింది. అంతవరకూ ఎంతో సి భి ˊంగా మన్న వు హానగరంలో కర్రు వొచ్చింది. తిండి సింగతి సిరే, త్రాగడానికి నీళ్ళ్ళ కూడా లేక జనం ఇబ్బంది పిధ్రు తూ ంటే, విషియ్రు వే వి టో ఆరా తీయ్రు డానికి రాజు,ాబా వు శంకర్రు ణ్ణి అక్కడికి పింపాధ్రు .

అప్పిాధ్రు వు ంత్రు లు , రాజుతో, ''ఇప్పిాధ్రు దేశవు ంతా సి భిˊంగా మన్నప్పిటికీ, వు హా నగరంలో కర్రు వొచ్చింది.ాహావు శంకర్రు ధ్రు వు హానగరాన్ని పాలించే కాలంలో అక్కడ బాగ్రు ంది. అతడిక్కడ వు నకు సిలహాలిస్తూ దేశవే బాగ్రు ంది. అతధ్రు లేకపోవడం వల్ల మహానగరం పాడైంది. మహానగరానికి అప కారం జరక్కుండా, దేశానికి ఉపికారం జరిగే ఏర్పాటేదో తవు ర్రు చేయూ లి,'' అని చెప్పార్రు .

రాజు తల అడ్డంగా వై పీ, ''వీ ఆలోచ నల్లో ఎక్కడో లోపివు ంది.ాబావు శంకర్రు డివల్ల దేశానికి వే లు జరిగితే వు హానగరం కూడా దేశంలో భాగవే కదా! వు రి వు హానగరాని కెంధ్రు కు వే లు జరగలేధ్రు ?'' అని ప్రిశ్నించాధ్రు .

దీనికి మంత్రులు వెంటనే, ''ఈ ప్రశ్నకు సివూ ధానం వు హానగర పాలకుధ్రు రాజబంధు చెప్పాలి. అతడు తమరి ఆదేశాలను సక్ర వు ంగా పాలించాడో లేదో తెలు సి కోవాలి,'' అన్నార్రు .

రాజుకు, వు ంత్రు ల సిూ చనలో నిజ మున్నదనిపించింది. ఆయన వెంటనే మహా



నగరానికి ప్రియూ ణంకట్టాథ్రు . అక్కడికి చేర్రు కున్నాక ఆయ్రు నకు ఎంతో బాధనిపించింది. ఒకప్పుడ్రు భూ తలస్వర్గవు ని అనిపించేలా మూడే ఆ నగరం, ఇప్పుడ్రు పాడ్రు పిడింది. ెుదలకు ఉపాధిలేద్రు . కలిగిన వారికి దొంగల భయ్రు ం. అందరికీ విషిరోగాల భయ్రు ం. అయ్రు తే రాజు నగరం ప్రివేశించగానే ఆయ్రు నన్రూ , రాజబంధు న్రూ పౌగ్రు ఢ్రు తూ హర్షధ్వానాలు వినిపించాల్రు .

రాజభవనం చేర్రు కున్నాక రాజున్రు , రాజబంధు ,ెూవు శంకర్రు ఢ్రు కల్రు స్రి కున్నార్రు . ెూవు శంకర్రు ఢ్రు , రాజుతో, ''ప్రిభూ ! కొద్ది కాలంగా పాలనాయ్రు ంత్రాంగంలో అవినీతి పిర్రు ల్రు చేరార్రు . అంధ్రు వల్లనే వ్రు హానగరానికి ఇలాంటి ధ్రు స్థితి పిట్టింది. నాకు రెండు వూ సాల పాట్రు తిరిగి నగరాన్ని అప్పిగిస్తు, ఈ నగరానికి ఎప్పిటి శోభ రాగలద్రు ,'' అన్నాథ్రు .

రాజబంధు తన వూ టగా, ''ప్రిభూ ! రోజులన్నీ ఒకేలామూడమూనగర ధ్రు స్థితికి అవినీతి పిర్రు ల్రు కారణం కాధ్రు ; ధ్రు రద ష్టం, విధిలీల! నాకు రెండే రెండు మాసాలు గడువివ్వండి, నగరానికి పై ర్వశోభ తేగలన్రు ,'' అన్నాథ్రు .

రాజు, రాజబంధు వంక అదోలా చూసీ, ెూవు శంకర్రు డితో, 'నేన్రు రాజబంధు వూ ట న్రమ్మలా, నీ వూ టల్రు న్రమ్మలా?'' అన్నాథ్రు .

దానికిెూవు శంకర్రు ఢ్రు వి నయ్రు ంగా, ''ప్రభూ! రాజుబంధు అసత్యం చెప్పడం లేద్రు . కానీ నేన్రు అప్పిట్లో ప్రిజల వ్రు ధ్యనివసించేవాణ్ణి. ఈయ్రు న రాజభవనంలో మూట్రు న్నాడు. ప్రజలునాతో చెప్పుకున్నట్లు అన్ని విషయాలూ, ఈయనకు చెప్పరు. అందు వల్ల చాలా విషియూ ల్రు రాజబంధు కు తెలీసు అవకాశం లేద్రు ,'' అన్నాథ్రు .

రాజబంధు దీనికి ఒప్పుకోక, ''ప్రిభూ ! నాకూ, ప్రిజలకూ వ్రు ధ్య దరూ రం లేదని బ్రు జువుచేయ్రు డానికి ఒక్కటేవూ ర్గం. వ్రు నం నగరంలోని అన్ని తరహా వ్రు న్రు షి లనూ చూసీ వద్దాం,'' అన్నాథ్రు .

రాజు కొంచెంసేపు ఆలోచించి, ''అలాగే! వూ ర్రు వేషింలో వ్రు ంధ్రు నీతో వస్తాన్రు . ఆ తర్వాత,ెూవు శుకర్రు డితోవెళతాన్రు ,'' అన్నాథ్రు .

ఆ ప్రికారం వూ ర్రు వేషింలో రాజూ, రాజబంధూ నగరంలోకి బయ్రు ల్దేరార్రు . వాళ్ళ్రు వ్రు ంధ్రు గా ఒక ధనికుడి ఇంటికి వెళ్ళారు. ఆయ్రు న ఇంట్లో దొంగతనం జరిగి ల ొవర హాల్రు పాయూ ల్రు . ఆ య్రు న కొ ఢ్రు కున్రు ధ్రు ండగ్రు ల్రు ఉత్తమిణ్యాన ఎడాపేడా కొడితే మంచం పట్టాడు. ఇది చెపుతూ ధనికుడూ,

ఆయన ముగ్గురు సోదరులూ రాజబంధు చేతులు పట్టుకుని భోరుమన్నారు. రాజబంధు ఆ ఇంట్లో ఆడవారిని కూడా పలకరించి తనూ భోరున ఏడ్చాడు.

ఆ ఇంటి నుంచి బయటికి రాగానే రాజబంధు, రాజుతో, "చూశారా, ప్రభూ! నేనంటే ప్రజలకు ఎంతటి ఆదరణో, గౌరవమో. నేను వాళ్ళతో మాట్లాడుతూ దుఃఖం ఆపుకోలేకపోయాను. ఆలోచించండి, ప్రజలకు నేనెంత దగ్గరివాణ్ణో!" అన్నాడు ఉత్సాహంగా.

ఆ తర్వాతవాళ్ళు, మరిద్దరు ధనికులనూ, నలుగురు మధ్యతరగతి కుటుంబీకులనూ, అయిదుగురు పేదలనూ కలిసిమాట్లాడారు. అన్నిచోట్లా అలాగే జరిగింది.

సాయంత్రం రాజు తిరిగి మారువేషంలో చావు శంకరుడితో కలిసి నగరంలోని మరొక ప్రాంతానికి వెళ్ళాడు. అక్కడా అన్ని వర్గాల ప్రజల స్థితి దయనీయంగానే ఉన్నది. చావు శంకరుడు మాత్రం వాళ్ళను ఆప్యాయంగా పలకరించి, వాళ్ళ బాధల గురించి శ్రద్ధగా విని, మరింత వివరణకోసం ఏవేవో ప్రశ్నలు అడిగాడు.

రాజభవనానికి తిరిగి వచ్చాక రాజు, చావు శంకరుడితో, "నగర వాసుల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. వారిని చూడగానేరాజబంధు నిలువునా భోరుమంటూ ఏడ్చాడు. కానీ నీకు ఏమాత్రం దుఃఖం కలిగినట్టు లేదు," అన్నాడు.

దీనికిచావు శంకరుడాశ్చర్యపడి, "ప్రభూ! నాకూ దుఃఖం కలిగింది, కానీ అతికష్టం మీద ఆపుకున్నాను. మనం పాలకులం! ఏ సందర్భంలో అయినా సరే, ప్రజల ఎదుట అర్భకుల్లాగా కళ్ళనీళ్ళు పెట్టుకోవడం, మనస్థైర్యాన్ని కించపరుచుకోవడమే అవుతుంది గదా! నేను ప్రజలను ప్రశ్నించి గ్రహించినదేమంటే, పాలనాయంత్రాంగం అవినీతి పాలయిందని. ఆ విషయం మీరూ విన్నారు కదా. దీనికి మనం పరిష్కార మార్గం ఆలోచించాలి," అన్నాడు.

చావు శంకరుడి జవాబు విన్న రాజు ఎక్కువ ఆలోచించలేదు. ఆయన వెంటనేచావు శంకరుణ్ణి మహానగర పాలకుడుగా నియమించి, రాజబంధును తనకు సలహాదారుగా వెంటబెట్టుకుని రాజధానికి తిరిగివెళ్ళాడు.





భల్లూక మాంత్రికుడు

14

[భల్లూక మాంత్రికుడూ, కాళీవర్మా మహామర్కటాన్ని తరుముతూ కోట దగ్గిరకు వచ్చారు. కోటలోపల జరుగుతున్న యుద్ధాన్ని గురించి తలారి భల్లూకుడు వాళ్ళకు చెప్పాడు. జితకేతుడి మంత్రి జీవగుప్తుడు అక్కడికి వచ్చి, ఒక సైనికుణ్ణి కాళీవర్మ దగ్గిరకు పంపాడు. దొంగ నాగమల్లూ, అతడి అనుచరులూ కోటద్వారాలకు నిప్పుపెట్టారు. భగ్గుమని మంటలు లేచాయి. -తరవాత]

కోట ద్వారాలు ఉవ్వెత్తున లేచిన మంటల్లో కాలి, కూలిపోవటం చూస్తూనే తలారిభల్లూకుడు పరుగున పోయి మొండి తొండమీ టేనుగు నెక్కి, "కాళీవర్మదొరా! ఇక మనం కోటలో ప్రవేశిద్దాం. అక్కడ మనకు మర్కట రూపంలో వచ్చినవాడు దొరక్కపోడు," అని మండుతున్న కట్టెలు చేత బట్టి గంతులు వేస్తున్న ఆటవికుడితో, "ఒరే, ఆటవికుమరా! ఏనుగును కోటలోకి నడుపు" అన్నాడు.

ఆటవికుడు మండుతున్న కట్టెను దూరంగా విసిరివేసి దొంగల నాయకుడు నాగమల్లును హెచ్చరించి, "ఇదె వచ్చె, భల్లూకయ్యా!" అంటూ ఏనుగు కేసి బయలుదేరబోయేంతలో, నాగమల్లు అతణ్ణి ఆపి, "ఇక్కడ నాకూ, నా తోటి వాళ్ళిద్దరికీ ఏం పని? ఇదంతా ఏదో మాంత్రికుల మధ్య తగూలాటగా వున్నది. మా దారిన మేం అరణ్యానికి పోయి, మా వత్తేదో మేం తిరిగి ప్రారంభిస్తాం," అన్నాడు.

కోటద్వారాలను సమీపిస్తూ ఆ మాటలు విన్న కాళీవర్మ కోపంగా నాగమల్లు మీదికి కత్తి దూసి, "ఒరే, నీ దారులు కొట్టుకు బతికే



బు ద్ధి పోనిచ్చావుకాదు . వూ టు పేట్టి, నిరా
య్తు ధు ల్తైన ప్రియూ ణీకుల్ని దోచు కోవటం
తప్పి, ఎదిరించి నిలబడి శత్రు మాతో పోరాడే
ధైర్యసాహసాలు నీకు లేవా?'' అన్నాడు .

దొంగ నాగవు ల్లు అందరి కేసె ఓవూ రు
ఈసిడిప్తిన్నట్టు చూసీ, ''పిచ్చు దొంగన్తైనాకు
శత్రు మాలెవరు ? వి త్రు లెవరు ? బతు కు
తెరు మూ ఇంత ధనం ఎవరిదగ్గిర దొరికేలా
మూటే, వాళ్ళను దోచు కుంటాను . ఇప్పుడు
కోటలో దుర్ముఖ రాజు గెలిచినా లేక అతడి
పాత సామంతుడు సూర్యభూపతి గెలిచినా,
నాకు ఒరిగేదేవి టి?'' అన్నాడు .

నాగవు ల్లు తవు పి⁻స మూడేంధు కు జీతం
డబ్బ్లులకోసం ఇలా డొంక తిరు గు డు గా
అడు గ తు న్నాడని గ్రహించిన భల్లూ క వూ ంత్రి
కుడు కత్తితో అతడి భు జాన్నితాకి, ''ఒరే,
నాగవు ల్లూ! ఇది అంతగా వు ంత్రశక్తులు
లేని కత్తి అను పొంటు ందిగాని, ఇదే వు ంత్ర
దండం అను మూటే నిన్ను, ఈ ˊణాన గ ంట
నక్కగా వూ ర్చి మూడేవాణ్ణి. రాజు ధు ర్మ ఖు డు
కాక ఇప్పుడు ఎవరు గెలిచినా, నిన్ను అర
ణ్యంలో క్రూరవు గం కింద వేటాడేస్తారు . ఆ
సింగతి గ్రహించలేవా?'' అన్నాడు .

ఆ వు రు ˊణం నాగవు ల్లు కు తాను రాజు
ధు ర్మ ఖు డి పి⁻నమూడటం వే లనిపించింది.
వాడు తన అను చరు లిద్దరి కేసె తిరిగి, ''ఒరే,
ఈనాటితో మనకు చెట్టూ చేమలూ పట్టుకు
తిరిగే బాధ తప్పింది. ధు ర్మ ఖురాజు పి⁻స
చేరి శత్రు సింహారం చేశావు ంటే, ఆయు న
వు నకు సైన్యంలో పేద్ద జీతం వీ ద పిదమా
లివ్వకపోడు ,'' అన్నాడు .

తవు నాయు కుడు ఇలా అనగానే దొంగ
లిద్దరూ కత్తులు పై కెత్తి, ''దుర్ముఖ మహా
రాజుకూ, జై'' అంటూ ఒకసారి కేకపేట్టి,
వు ంధు తు న్న కోటద్వారమీకొయ్యవు క్కల్ని
కత్తులతో పిక్కలకు నెట్టుతూ, లోపలికి
పోయే ందు కు దారి చేయు సాగారు .

భల్లూ క వూ ంత్రికుడూ , కాళీవర్మా తవు
వాహినాలెక్కి, తలారి భల్లూ కుడూ వాళ్ళతో,
''వు నవు ంతా కలిసీ పిదివు ందికి వి ంచిలేవు .
వు నం వు ఖ్యంగా చేయు వలసింది వూ యూ
వు ర్కట రూ పింలో మన్నవాడి ను ంచి వు ంత్ర
దండాన్ని లాక్కోవటం, తరవాత ధు ర్మ ఖురాజు
ప్రాణాలు కాపాడటం. అంధు కు వీ లో ప్రితి
ఒక్కరూ వు ంచిసాహిసిం, తెగింపి చూ పి
వలసీ మూటు ంది,'' అన్నారు .

అందరూ ఆయు ధాలెత్తి, ''కాళీవర్మకూ,
జై'' అంటూ కేక పేట్టారు .


కాళీవర్మ గుర్రం మీద ముందుండి కోట లోపలికి దారితీస్తూ, చెప్పిన ఏదో గుర్తు వచ్చిన వాడిలా గుర్రాన్ని వెనక్కు తిప్పి, "ఆ ఉగ్రదండుడనే రాక్షసుడెక్కడ?" అన్నాడు.

ఆ సమయంలో ఉగ్రదండుడు ఒక ఏనుగు తొండం పట్టుకుని వెంట నడుస్తూ, దూరంగా నిలబడివున్న రాజు జితకేతుడి మంత్రి జీవగుప్తుడి కేసీ పోతున్నాడు. అది చూస్తూనే కాళీవర్మ ఆశ్చర్యపడిపోతూ, భల్లూక మాంత్రికుడితో, "గురూ, చూడగా ఈ రాక్షసుడూ మన శత్రువైన జితకేతుడి పక్షాన చేరేందుకు పోతున్నట్టున్నది," అన్నాడు.

"అలా అయ్యుండదు. వాడికి నాతో ఏదో పనివున్నట్టు తెలిసింది. వెంటనే పోయి మంచి మాటలతో సంగతేమిటో తెలుసుకో," అన్నాడు భల్లూక మాంత్రికుడు.

ఈ మాటలు వింటూనే తలారి భల్లూకుడు, మరొక ఏనుగు మీదవున్న దుర్ముఖుడి అంగరక్షకులతో, "ఒరే, అంగరక్షక భటులారా! ఆ రాక్షసుడు కాళీవర్మదొర మీద తిరగబడతాడేమో, ఎందుకైనా మంచిది, మనం ఏనుగులతో ఆయన వెన్నుకాస్తూపోదాం," అంటూ ఆటవికుడిని ఆజ్ఞాపించి, ఏనుగును కాళీవర్మ గుర్రం వెనకగా నడిపించాడు.

గుర్రం మీద కాళీవర్మా, ఏనుగుల మీద తలారిభల్లూకుడూ, అంగరక్షకులూ తన కేసీ రావటం చూస్తూనే రాక్షసుడు ఉగ్రదండుడు ఒక క్షణకాలం ఆశ్చర్యపోయి, ఎందుకైనా మంచిదన్నట్టుగా రాతిగదను కుడిచేత్తో పైకెత్తి పట్టుకుని, ఏనుగును తొండం పట్టుకుని లాగి, వాళ్ళ కేసీ తిప్పి, నిలబడ్డాడు.




కాళీవర్మ, ఉగ్రదండుణ్ణి సమీపిస్తూనే, "ఉగ్రదండా, ఏమిటిది? మాతోపాటు కోటలోకి వచ్చి, రాజు దుర్ముఖుణ్ణి రక్షిస్తావనుకున్నానే," అన్నాడు.

"కాళీవర్మా, రాజు దుర్ముఖుడు ఇంకా బతికేవుంటాడనేనా, నీ నమ్మకం?" అని అడిగాడు రాక్షసుడు ఉగ్రదండుడు.

"అతడు ప్రాణాలు కోల్పోయి వుంటాడని, నీకెందుకు అనుమానం కలిగింది? కోటలో అతడి పక్షాన కొందరు సైనికులున్నట్టు తెలియటం లేదా? అలా కాకపోతే, ఆ వినిపిస్తున్న యుద్ధం గొడవంతా ఎవరిమధ్య జరుగుతున్నట్టు?" అన్నాడు కాళీవర్మ.

రాక్షసుడు ఉగ్రదండుడు, దూరంగా వున్న మంత్రి జీవగుప్తుడి సైనికుల కేసీ చెయ్యి చూపిస్తూ, "కాళీవర్మా, వీరంతా కోట ద్వారాల ముందు ఉబుసుపోని కబుర్లతో



కాలయాపన చేశారు. త్వరగా కోటలోకి జొరబడి రాజు దుర్ముఖుణ్ణి రక్షించటంతో పాటు, ఆ మాయా మర్కటం నుంచి మంత్ర దండాన్ని కూడా సంపాయించండి," అన్నాడు.

"ఆ పనే చేయబోతున్నాం. మరి, ఈ ఏనుగును వెంటబెట్టుకుని నీ ప్రయాణం ఎక్కడికి?" అని అడిగాడు కాళీవర్మ.

రాక్షసుడు ఉగ్రదండుడు రాతిగదను జళిపిస్తూ వాళ్ళ కేసి ఊపుతూ, "ఆ మంత్రీ, అతడి వెంటవున్న సైనికులూ కోట లోపల ఏ మూల్నో వెనకపాటుగా వచ్చి హతం చేయకుండా, వాళ్ళ దారిని అడ్డుతున్నాను," అన్నాడు విసుగ్గా.

ఆ మాటలతో తృప్తిపడి కాళీవర్మ, తలారి భల్లూకుడూ వాళ్ళతో తిరిగి కోట ద్వారం దగ్గిరకు వచ్చాడు. తరవాత అందరూ భీకరంగా అరుస్తూ కోటలో ప్రవేశించారు. రెండు ఏనుగుల మీద కత్తులూ, గండ్రగొడ్డలీ పట్టిన వాళ్ళూ; గుర్రం మీద కాళీవర్మా, ఎనుబోతు మీద భల్లూక మాంత్రికుడూ, వాళ్ళ వెనకగా నానా హంగామా చేస్తూ దొంగనాగమల్లూ, అతడి అనుచరులూ లోపలికి రావటం చూస్తూనే అంతవరకూ సామంతుడి పక్షాన, రాజు దుర్ముఖుడి సైనికులతో పోరాడుతున్న వాళ్ళు భయకంపితులైపోయి, "సూర్యభూపతి మహారాజా! భల్లూక మాంత్రికుడు ఏనుగుల మందతో వస్తున్నాడు. పారిపోవటం మేలు!" అంటూ కేకలు పెట్టారు.

ఆ వెంటనే ఒక చిన్న కట్టడం వెనక నుంచి సామంతు సూర్యభూపతి గుర్రం మీద, నెత్తురోడుతున్న కత్తితో చప్పున ముందుకు వచ్చి, "ఒరే, మీరు భయపడకండి! దుర్ముఖుడి పక్షం చేరిన వాళ్ళనందర్నీ దాదాపు హతమార్చాం. ఈ భల్లూక మాంత్రికుడు మనను ఏం చేయగలడు? మర్కట రూపంలో మన పక్షాన ఉన్నవాడు, భల్లూకమాంత్రికుణ్ణి మించిన మంత్రశక్తులున్నవాడు," అంటూ కేకపెట్టాడు.

సామంతుణ్ణి చూస్తూనే కాళీవర్మ గట్టిగా పళ్ళు కొరికి, "ఒరే, సామంతూ! కోతుల సాయంతో యుద్ధాలు గెలవాలని చూస్తున్నావా? రాజు దుర్ముఖుడెక్కడ?" అన్నాడు.

అంతలో కట్టడం పిట్ట గోడమీదికి మాయా మర్కటం ఛెంగుమని దూకుతూ కిచ కిచ మంటూ అరిచింది. అందరూ తలలెత్తి దాని కేసి చూశారు. మర్కటం కుడిచేతిలో మంత్ర దండం ఉన్నది. అది తన ఎడమ చేతిలో ఒక తలను జుట్టు పట్టుకుని వేలాడేస్తూ, "ఓయ్,



కాళీవర్మా! రాజు ధు ర్మ్మఖు డు ఎక్కడు న్నాడని అడిగావుకదా? ఇదు గో, అతడి తెగిన తల! మొండెం ఎక్కడున్నదో నువ్వు వెతికి కనుక్కునేలోపల, నీ తల కూడా ఇలాగే రాజు ప్రా ర్యభూ పితి కత్తి దెబ్బకు తెగి నేలపడు తు ంది,'' అన్నది.

ఆ వెంటనే భల్లూకమాంత్రికుడు కత్తి ధూ సీ, ఎన్ర బోతు వాహినాన్ని ఫ్తు ంధు కు నధ్ర పిత్తూ, ''ఒరే, వు ర్కట రూ పింలో వున్న దు ష్టుడా, భ్రాంతివు తీ! నా వు ంత్ర దుండాన్ని దొంగిలించగలిగానని సింతోషించకు, ఈ ఖడ్గం దానికేవి తీసీపొదు . నీ గు రు వూ తాంత్రిక విథ్యావి త్ర ధు కూడా, ఆ బ్రిహ్మ పిుత్రానదీ ప్రాంతాలు వదిలి, ఈ అరణ్య ప్రిదేశాలు పిట్టుకు తిరు గు తు న్నాడా?'' అన్నాడు .

ఆ వూ టలకు వూ యూ వు ర్కటంరాబా శ నగా కీచు వు ంటూ పేద్దగా అరిచి, ''ఏయ్ , భల్లూ క వూ ంత్రికా! నా గు రు వూఎక్కడ వున్నదీ, నీ మంత్రశక్తితో ఏ అంజనమో వేసి తెలు సి కోలేవా?'' అన్నాడు .

భల్లూ క వూ ంత్రికుడు పిట్టరాని కోపింతో కసీగా పిళ్ళు కొరికి, ''శిష్యా, కాళీవర్మా! తలారి భల్లూ కా! ఈ కోట ద్వారం దగ్గర సిరిఅర్లు న కాపుబెట్టండి. ఈ వూ యూ వు ర్కటు డినీ, సొవు ంతు ట్ణీ ప్రాణాలతో పిట్టు కుని చిత్రవధ చేస్తాన్ను ,'' అన్నాడు .

వూ ంత్రికుడు వూ ట వు గించేలోపిలే తలారిభల్లూ కుడి ఏన్ను గు వీ దమున్న అట వికుడు వదిలినబాణం రివ్వువు ంటూ పొర్లు , వూ యూ వు ర్కటం తెగిన తలను పిట్టు కుని వున్న చేతికి తగిలింది. బాణం దెబ్బ తింటూనే వు ర్కటం బాధతో పేద్దగా అరవటంతోపాటు , దాని చేతిలో వున్న శిరస్సు జారి అంత ఎత్తు న్ను ంచి దభీవు ంటూ కిందపిడింది.

శిరస్సు నేలపిడగానే వు రొక ఏన్ను గు వీ దమున్న రాజు దు ర్మ్మఖు డి అంగర´కు లిద్దరూ కిందికి ధూ కి, పిరు గు నపొర్లు శిరస్సు కేసీ చూ స్తూనే, ''ఇది దు ర్మ్మఖ వు హారాజు తల కాదు . ఆ వూ యు కోతి వు నను మోసం చేయు చూ సీంది,'' అన్నారు .

ఆ వెంటనే తలారిభల్లూకుడు, ''దిరొ సవన, భైరవా!'' అంటూ కేక పేట్టి, గంద్ర గొడ్డలి పైకెత్తి, ''ఒరే, ఆటవికూవకా! వూ యూ వు ర్కటాన్ని కొట్టి అద్భుతమైన పిని చేశావూ అ దు ర్మ్మఖ రాజు కోసిం వు నం కోట అంతా గాలించ బోతు న్నాం,'' అంటూ ఏన్ను గు తల వీ ద గొడ్డలిపీడితో గట్టిగా పొడిచాడు .

ఏనుగు పెద్దగా ఘీంకరిస్తూ కదిలింది. ఈ లోపల మాయా మర్కటం పిట్టగోడ మీది నుంచి కనబడకుండా పోవటంతో, కాళీవర్మ, భల్లూక మాంత్రికుడితో, "గురూ, ముందు మనం సామంతుణ్ణీ, వాడి సైనికులనూ తరిమి కొట్టాలి. రాజు దుర్ముఖుడు ఈ కోటలో ఏదో ఒక ప్రాంతాన ప్రాణాలతో ఉన్నాడనే నా నమ్మకం," అన్నాడు.

"భల్లూకపాదగురో!" అంటూ భల్లూక మాంత్రికుడు కత్తి పైకెత్తి, "ఒరే, రాజు దుర్ముఖుడి పక్షాన నిలబడే సైనికులంతా మా వెంట రండి. ఎదురు తిరిగిన వాళ్ళను నా కత్తికి బలి చేస్తాను," అంటూ కేక పెట్టాడు.

అక్కడా, ఇక్కడా దాగివున్న రాజు దుర్ముఖుడి సైనికులు బిలబిలమంటూ మాంత్రికుడున్న చోటుకు పరిగెత్తుకుంటూ వచ్చి, "అయ్యా, రాజుగారు శత్రు బలానికి జంకి సభామంటపంలోని సింహాసనం ఉన్న గదిలో దాగి ఉన్నారు," అని చెప్పారు.

"అయితే ముందుండి దారి తీయండి. మీ కొచ్చిన ప్రాణ భయం ఏమీ లేదు," అన్నాడు కాళీవర్మ.


కాళీవర్మా, భల్లూకమాంత్రికుడూ సభామంటపానికి వెళ్ళే దారిలో ఒక్కగా నొక్క శత్రువైనా కంటబడలేదు. వాళ్ళు కోటలో మరొక భాగాన చేరి సామంతుడూ, మాయా మర్కటాలతో ఇప్పుడేమి చేయటమా అని ఆలోచిస్తున్నారు.

కాళీవర్మా, మాంత్రికుడూ సభామంటపాన్ని సమీపిస్తున్నంతలో తలారిభల్లూకుడు ఏనుగు మీద అక్కడికి వచ్చాడు. వెంటనే మంటపంలో సింహాసనం ఉన్న గది తలుపులు బార్లా తెరుచుకున్నవి. రాజు దుర్ముఖుడు సింహాసనం మీద కూర్చుని ఉన్నాడు.

కాళీవర్మతోపాటు అందరూ ఆశ్చర్యపోయి చూసేంతలో రాజు దుర్ముఖుడు చేయెత్తి, "తలారి భల్లూకా! తిరిగి కొద్దిసేపైనా సింహాసనం మీద కూర్చోవాలనే, నా కోర్కె తీరింది. ఇప్పుడు నిరభ్యంతరంగా నా తల నరికి, నీ గురుఋణం సమర్పించుకో!" అన్నాడు.


ఆ వెంటనే తలారిభల్లూకుడు ఉత్సాహంగా ఒక కేక పెట్టి, గండ్రగొడ్డలి పైకెత్తి, ఏనుగు మీది నుంచి సభామంటపంలోకి ఎగిరిదూకాడు. – (ఇంకా ఉంది)





చంద్రన్న ఋణం

పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్నిదించి భుజానవేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, ''రాజా, ఎంతో శ్రమకోర్చి చేస్తున్న ప్రయత్నం, ప్రతి ఒక్కసారీ భంగపడుతున్నా సడలని నీ పట్టుదలా, ఓర్పూ నన్ను ఆశ్చర్యపరుస్తున్నవి. అనాలోచితంగా గానీ లేక జాలికొద్దీ గానీ, ఏ అనర్హుడికైనా మేలు చేయదలచావేమో నాకు తెలియదు. యుక్తాయుక్తాలు తరచి చూడకుండా ఎవరికీ వాగ్దానాలు చేయకూడదు; అందువల్ల కొన్ని చిక్కులను కొని తెచ్చుకోవడం అవుతుంది. ఉదాహరణగా నీకు చంద్రన్న అనేవాడి కథ చెబుతాను,



శ్రవు తెలియు కుండా, విను ,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

శ్వేతాప్స్యుడనే గంధర్వరాజు వద్ద పనిచేసు భాగ్యనాధు డనే గంధర్వ్వుడు ప్రియ్రియు అనే అప్సరసను ప్రేమించాడు. ఆమె అతడికి ఒక అందమైన దంతపు పెట్టెనిచ్చి, ''దీన్ని శ్వేతా ప్స్యుడి కోశాగారంలోని విలువైన రాళ్ళతో నింపి నాకు తెచ్చిస్తు, నేను నిన్ను పెళ్ళిచేసు కుంటాను ,'' అన్నది.

భాగ్యనాధు డు , శ్వేతాప్స్యుడికి విషియు ం చెబితే, ఆయన కాసేపాలోచించి, ''నేను నిన్ను నా కోశాగారంలోని విలువైన రాళ్ళతో కొడు తూ ంటాను . ఎన్ని రాళ్ళ దెబ్బలు తిన గలిగితే అవన్నీ నీవి,'' అన్నాడు .

భాగ్యనాధుడు సరేన్నాడు కానీ మొదటి దెబ్బకే బాధ భరించలేక ఇక చాలన్నాడు. అప్పుడు శ్వేతాప్స్యుడు నవ్వి, ''నా సింపిదను ప్రలభంగా సొవూ న్యలపొల్లు చేయు లేను . నీ ప్రేమ గొప్పదైతే, నేను తప్పక సాయపడి మాడేవాణ్ణి. న వ్విక ప్రియ్రియ న వు రిచి పొవడం వు ంచిది,'' అన్నాడు .

''న మ్మానన్ను హై సిం చేశామానాగ్రువు న పిరీ ంచే పిద్ధతి ఇదికాదు . నీ రాళ్ళ చేసు గాయూ లను నేనే కాదు , ఏ గ్రువు కుడూ భరించలేడు ,'' అన్నాడు భాగ్యనాధు డు ఎంతో బాధగా.

శ్వేతాప్స్యుడికి కోపం వచ్చింది. ఆయు న వెంటనే, ''నీలో తప్పించుకుని, నన్ను మోస గాడినన్నావు. నేను నీ పెట్టెను విలువైన రాళ్ళతో నింపి ఇస్తాను . దాన్ని వదిలించు కునేదాకా నీకీలోకంలో స్థానం లేదు . అసిలైన గ్రువు కుడు కనిపించే వరకూ, నీకీ పెట్టె న ుంచి విముక్తి మాడదు !'' అంటూ భాగ్య నాధు ణ్ణి శపించాడు .

భాగ్యనాధు డాయు న కాళ్ళ వీ ద పిడి, ''ఈ శాపాన్ని నేను భరించలేను . నాకు విముక్తి వూ ర్గం చెప్పి,'' అని వేడు కున్నాడు .

శ్వేతాప్స్యుడతడి వీ ద జాలిపిడి, ''భూ లోకం ప్రేమమయం. అక్కడికి వెళితే, నీకు శాప విముక్తి కలిగించగల గొప్ప గ్రువు కులు తొందరగా తటస్థపడతారు,'' అని చెప్పాడు.

భాగ్యనాధుడు పెట్టెతో సహా భూలోకానికి వచ్చి, బైరాగి వేషంలో అసిలైన గ్రువు కుడి కోసం అన్వేషిణ ప్రారంభించాడు . అలా తిరగ్గా తిరగ్గా అతడికి, జనకపిురంలోని చంద్రన్న గ్రువు గు రించి తెలిసింది. ఈ చంద్రన్న, పొలం పిను లు చేసు కునే రావు న్న ఆఖరికొడు కు.



రామన్న రోజూ ఉదయమే లేచి పొలానికి వెళతాడు. ఇంటి దగ్గర అయిన తండ్రి సోమన్న, తల్లి మంగమ్మ, భార్య రంగమ్మ పేరటిపని, వంటపని లు చూసుకుంటారు. రామన్న పెద్దకొడుకు వీరన్న ఊళ్ళోకిరాణాదు కాణం పెట్టాడు. అలా ఆ కుటుంబంలో అంతా ఏదో ఒక పనిచేస్తున్నారు కానీ చంద్రన్న మాత్రం పనిమ సోమరి. పెద్దలు మందలించినా అతడు పట్టించుకోడు.

ఇలావుండగా పట్నంలో వుండే విశాలు డనే ఒక భాగ్యవంతుడు, వీరన్నకు తన కూతురు మల్లికనిచ్చి పెళ్ళి చేయాలనుకున్నాడు. పిల్లను చూసేందుకు, రామన్న సకుటుంబంగా ప్రయాణమై విశాలుడింటికి వెళ్ళాడు. వీరన్నకు మల్లిక నచ్చింది. పెళ్ళికి ముహూర్తం కూడా నిశ్చయించారు.

అప్పుడే చంద్రన్న, మల్లిక చెల్లెలు మనో హరిని చూశాడు. అక్కకంటే అందంగా, చలాకీగావున్న ఆమె చంద్రన్నకు ఎంతగానో నచ్చింది. కానీ మనోహరికి, చంద్రన్న ఏపనీ పాటా లేకుండా తిరిగే సోమరి అని తెలియడంతో, అతడికేసి తలతిప్పి చూడడంకూడా మానేసింది. దానితో చంద్రన్నకు చాలా రోషం వచ్చి, ఎలాగైనా ఆమెను పెళ్ళాడి తీరాలనుకున్నాడు.

అతడామెను ఒంటరిగా వున్నప్పుడు పలకరించి, "నిన్ను పెళ్ళాడాలనివున్నది, ఏమంటావు" అని అడిగాడు.

మనోహరి వెంటనే, "నువ్వు నాకు కొత్త ఇల్లు కొనిస్తే, నిన్ను తప్పక పెళ్ళి చేసుకుంటాను," అన్నది తడుముకోకుండా.

"అలాగే, కొత్త ఇల్లు కొనిపెడతాను. అంతవరకూ నువ్వు ఇంకెవరినీ పెళ్ళిచేసుకో కూడదు," అన్నాడు చంద్రన్న.


"కొత్తఇల్లుకొనడానికెన్నాళ్ళు పడుతుందో చెప్పు," అన్నది మనోహరి.

చంద్రన్న ఒక్క క్షణం ఆలోచించి, "ఇక్కడే మూడు. మా తాతనడిగి, నీ ప్రశ్నకు జవాబు తెలుసుకొనివస్తాను," అన్నాడు.

"నాకు ఇల్లు కొనడానికి, మీ తాత అనుమతి కావాలా?" అన్నది మనోహరి విసుగ్గా.

"అనుమతి కాదు, డబ్బు!" అన్నాడు చంద్రన్న.

"నాకు ఇల్లు నీ డబ్బుతో కొనిపెట్టాలి. మీ తాత, నాన్న, అన్న కష్టపడి సంపాయించిన డబ్బు వాళ్ళదౌతుంది. నువ్వుకష్టపడి సంపాయించిన డబ్బు, నీదౌతుంది," అన్నది మనోహరి.



చంద్రన్నకు ఏమనాలో తెలియలేదు. అప్పటికి ఊరుకుని, అన్న పెళ్ళి జరిగాక వదిన మల్లికకు తనగోడు చెప్పుకున్నాడు.

చంద్రన్న చెప్పింది విని మల్లిక ఆశ్చర్యపడింది. మనోహరి అందాన్ని చూసి, ఇప్పటి వరకూ బాగా డబ్బున్న నలుగురు యువకులు, పెళ్ళి చేసుకుంటామంటూ ముందుకొచ్చారు. వాళ్ళల్లో ఎవరూ ఆమెకు నచ్చలేదు.

మల్లిక ఈ సంగతి చంద్రన్నకు చెప్పి, "నా చెల్లెలికి డబ్బు మీద మోజులేదనే అనుకోవాలి. నిన్ను ఇల్లడిగిందంటే, నువ్వంటే ఆమెకు ఇష్టమైవుండాలి మరి. నా చెల్లెలిని పెళ్ళాడాలనివుంటే, నువ్వు కష్టపడి డబ్బు సంపాదించక తప్పదు," అన్నది.


ఇది విన్న చంద్రన్నకు ఎక్కడ లేని పట్టుదలా వచ్చింది. తనకు తానుగా డబ్బు సంపాదించడం ఎలా అన్న తీవ్రమైన ఆలోచనలో పడ్డాడు. సరిగ్గా ఆ సమయంలో, గంధర్వ భాగ్యనాథుడు బైరాగి వేషంలో వచ్చాడు. ఆయన వాళ్ళింట్లో సుష్టుగా భోంచేసి అందరికీ శుభం కలగాలని దీవించాడు. చంద్రన్న తన గోడు ఆయనకు చెప్పుకున్నాడు.

బైరాగి అతడివంక ఆప్యాయంగా చూసి, "ఆహా, నువ్వు నిజమైన ప్రేమికుడవనిపిస్తున్నది. నా వెంటరా, నే చెప్పిన మూడు కష్టమైన పనులు చేయి. ఒకే ఒక్క రోజులో కోటీశ్వరుడివైపోతావు!" అన్నాడు.

చంద్రన్న, బైరాగితో బయల్దేరి వెళ్ళాడు. వాళ్ళు ఊరు దాటి ఒక కొండగుహలో ప్రవేశించారు. లోపల అంతా చీకటి. బైరాగి అతడితో, "నువ్విక్కడ పద్మాసనం వేసుకుని కూర్చో. ఆంజనేయుడి నామాన్ని జపించు. క్షణం కూడా నిద్రపోకుండా, ఒక రోజంతా అలాగే గడిపితే, అప్పుడు నేను వచ్చి పిలుస్తాను. కళ్ళు తెరు. తర్వాత ఏం చేయాలో అప్పుడు చెపుతాను," అన్నాడు.

చంద్రన్న వెంటనే దీక్ష ప్రారంభించాడు. అప్పుడతడికి ఏవేవో వికటాట్టహాసాలు వినిపించాయి. అయినా చంద్రన్న భయపడలేదు. మర్నాడు బైరాగి వచ్చి కళ్ళు తెరమనేదాకా చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో అన్న స్పృహ కూడా లేకుండా పోయింది.

చంద్రన్న కళ్ళు తెరిచాడు. వెంటనే ఆ గుహ ప్రకాశవంతంగా అయింది. "శభాష్, చంద్రన్నా! ఇప్పుడు, ఎదురుగా గోడమీద మహారాక్షసుడి బొమ్మ దగ్గరకు వెళ్ళు. ఆ బొమ్మ చెప్పినట్లు చేయి," అన్నాడు బైరాగి.



రాక్షసుడి బొమ్మ చాలా భయంకరంగా మారింది. చంద్రన్న నిర్భయంగా పాము బొమ్మను సమీపించగానే, అది పెద్దగా నవ్వుతూ, "నా నోట్లో నీ కుడిచెయ్యి పెట్టు!" అన్నది.

సంకోచించకుండా చంద్రన్న, పెద్దగుహలా ఉన్న ఆ బొమ్మ నోట్లో తన కుడిచేయి పెట్టాడు. అంతే! బొమ్మ నోరు మూసుకుంది. చంద్రన్నకు తన చేతినెవరో కరకర నమిలేస్తున్నంత బాధకలిగింది; కానీ ఓర్చుకున్నాడు. కాసేపటికి బొమ్మ నోరు తెరిచి, "నీ చేతికి ఒక తాళంచెవి తగులుతుంది. అది తీసుకుని నా బొడ్డులో పెట్టు," అన్నది.

చంద్రన్న తాళంచెవి తీసుకుని, బొమ్మ చెప్పినట్టు చేశాడు.వెంటనే గుహగోడ ఫెళఫెళమంటూ బద్దలై రెండుగా విడిపోయింది. బైరాగీ, చంద్రన్నా లోపలికి వెళ్ళారు. అక్కడ వాళ్ళకు, ఒక ఇనుపపెట్టె కనిపించింది. దాని తలుపు మీద తాళమూ లేకుండా తాపడం చేసిఉంది. అప్పుడు బైరాగి, చంద్రన్నతో, "ఈ పెట్టెలో కోటి వరహాలు విలువచేసే బంగారం, రత్నాలు, వజ్రాలు ఉన్నాయి. దీని తలుపు మీద తెరుచుకోవాలంటే, నీ మాదిరి తంగా మంచి వారి మీద ఒట్టువేసి, గుప్పెట బిగించి పెట్టెను బలంగా కొట్టాలి. ఆ ప్రయత్నంలో వేళ్ళు విరిగినా, రక్తం చిమ్మినా వెనుకంజ వేయకూడదు," అన్నాడు.

చంద్రన్న, మనోహరి మీద ఒట్టువేసి, గుప్పెట బిగించి పెట్టెను కొట్టాడు. మూత తెరుచుకోలేదు. అయినా అతడు నిరుత్సాహపడక పెట్టెను నాలుగైదు సార్లు పొటపొట కొట్టే సరికి, చేతివేళ్ళు దెబ్బతిని రక్తం కారసాగింది. అది చూసి, చంద్రన్న స్పృహతప్పి పడిపోయాడు. ఆ మరుక్షణం పెట్టె మూత చటుక్కున తెరుచుకున్నది. అప్పుడు బైరాగి, భాగ్యనాథుడి రూపానికి మారి, చంద్రన్నను చేతితో తాకాడు. చంద్రన్నకు స్పృహవచ్చింది.

భాగ్యనాథుడు అతడివైపు ఆప్యాయంగా చూసి, "నాయనా! నీ మంచి కారణంగా నాకు విముక్తిలభించింది. అందుకు ప్రతిఫలంగా, ఈ పెట్టెలోని సంపదంతా నీకిచ్చేస్తున్నాను," అంటూ తన కథను చెప్పాడు.

ఆశ్చర్యంగా, ఆ కథవిన్న చంద్రన్న పెట్టెలోకి తొంగి చూశాడు. అందులో బుసలు కొడుతున్న నాగుపాములు కనపడ్డాయి. ఈ సంగతి చెప్పగానే భాగ్యనాథుడు ఒక క్షణం ఆలోచించి, "పెట్టె మూత తెరవ గలిగిన నీమూనిస్సందేహంగా గొప్ప మంచి కుడివే. కానీ, నీమూవెవరికో బుణపడిఉండడంవల్ల,

నీకీ సంపద కనబడడంలేదు. వెంటనే వెళ్ళి, నీ కుటుంబ సభ్యులనందరినీ ఇక్కడికి తీసుకురా," అని చెప్పాడు.

కొద్దిసేపటికి చంద్రన్న వెంట కుటుంబ సభ్యులందరూ వచ్చారు. అయితే, ఒక్కరూ చంద్రన్న ఋణం గురించి చెప్పలేకపోయారు. భాగ్యనాథుడు వాళ్ళతో, "మీ రందరూ ఒక్కొక్కరుగా వెళ్ళి పెట్టెలోకి తొంగిచూడండి. చంద్రన్నకన్న గొప్ప ప్రేమికులెవరైనా వుంటే, వారికందులోని సంపద కళ్ళబడుతుంది," అన్నాడు.

అప్పుడు ఒక్కొక్కరే వచ్చి పెట్టెలోనికి తొంగి చూసి వెళ్ళారు. అందులో బుసలుకొట్టే నాగులే కనబడ్డాయి. అయితే, చివరిగా చూసిన వీరన్నకు మాత్రం బంగారం, వజ్రాలు, రత్నాలు కనిపించాయి. భాగ్యనాథుడు, వీరన్నను మెచ్చుకుని, "మీది ఉమ్మడి కుటుంబం గనక, ఈ సంపదంతా అందరికీ చెందుతుంది!" అని చెప్పి అదృశ్యుడయ్యాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, చంద్రన్నకు మనోహరి పట్లమున్న ప్రేమను పరీక్షించేందుకు, భాగ్యనాథుడు అతడికి చాలా కఠోర పరీక్షలు పెట్టాడు. వాటిలో చంద్రన్న నెగ్గుకు వచ్చినట్లు స్పష్టమవుతున్నదిగదా? అలాంటప్పుడు పెట్టెలో అతడికి బుసలు కొట్టే పాములు కనబడడం, వీరన్నకు కోటి విలువచేసే సంపదకనబడడం అసంబద్ధంగా లేదా? ఇందుకు గంధర్వుడేదో మాయాజాలం ప్రయోగించాడనుకోవాలా? ఈ సందేహాలకు సమాధానం తెలిసీకూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "ఈ జరిగినదాంట్లో అసంబద్ధతలకూ, గంధర్వ మాయాజాలాలకూ ఇసుమంత కూడా తావులేదు. ప్రేమించిన వ్యక్తి కోసం అవసరం అయితే ప్రాణత్యాగం చేయాలనుకునే సాహసికుల ప్రేమ కంటే, తన కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వహించే సామాన్యుడి ప్రేమ ఎన్నోరెట్లు గొప్పది. అందువల్లనే, పెట్టెలోని ఆ సంపద వీరన్నకు కనిపించింది," అన్నాడు.

రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : "వసుంధర" రచన]



విదేశ పూర్వగాథలు (ఇరాక్)

పాటపాడే బంగారుపక్షి!

వెయ్యేళ్ళ క్రితం వరకు ఇరాక్‌లోని ఒక కీకా రణ్యం మధ్య నుంచి అద్భుతమైన పాట వీనుల విందు చేసేది. రాజు తన పరివారంతో నదీ తీరం చేరి పాటను ఆలకించేవాడు. అంతేగాని, నదిని దాటి ఆవలికి వెళ్ళేవాడు కాదు. అలా వెళితే ఆ పాట పాడే బంగారు చెట్టు పై ది బంగారు ప ° ఎటైనా ఎగిరిపోగలదని ఆయ న అను మా నం. అద్భుతగానం చేసు ఆ అపూ ర్వ పి ° ఆ అరణ్యవు ధ్యానికి వచ్చిన పూ ర్వగాథను ఇప్పుడు తెలు సు కుందాం:



ఒకానొకప్పుడు ఆ ప్రాంతాన్ని పాలించిన రాజుకు ఆరు గు రు రాణు లూ, ఒక్కొక్క రాణికి ఒక్కొక్క కుమా రు డూ ఉండేవారు. రాజుకు ఈ ఆరు గు రు కుమా రు లే కాకుండా ఏడవ కుమా రు డు కూడా ఉండేవాడు. అతడు మా త్రం ఒక అడవిలో పుట్టి పెరిగాడు.

రాజు స్వయ ంగా వు ంచి వేటగాడు. తను వేటాడి చంపిన లేడి మా ంసం తినడం అంటే ఆయ నకు వు హా వు క్కువ. అందు వల్ల రాజు తెచ్చే లేడి మా ంసాన్ని రాణు లే స్వయ ంగా వండి వడ్డించేవారు. ఒకసారి భోజనం చేస్తూ ండగా తన రాణు లలో ఎవరు అందరికన్నా బాగా వంట చేస్తారో తెలు సు కోవాలన్న ఆసక్తి రాజుకు కలిగింది. ''నేను అడవికి వెళ్ళి ఒక లేడిని వేటాడి తెస్తాను. ఆ మా ంసాన్ని ఆరు భాగాలు చేసి, పంచు కుని విడి విడిగా వంట చేయ ండి. మీ లో అందరికన్నా బాగా వంట చేయ గల వారెవరో చూడాలి!'' అని చెప్పి, మరునాడు తెల్లవారగానే అడవికి వేటకు బయ లు దేరాడు. అయి తే, ఆ రోజున ఒక్క లేడికూడా ఆయ న కంటబడలేదు. సూ ర్యు డు పడమ ర దిశకు వాలాడు. రాజులో ఓర్పు నశించసాగింది. తను అధిరోహించిన గు ర్రాన్ని అదిలించి వే గంగా పరిగెత్తించాడు. చాలా దూ రం వెళ్ళాడు. సూ ర్యా స్తమ య ం కాబోతోంది. అప్పటికీ లేడి కనిపించ లేదు. ఒక భవనం కనిపించింది. అక్కడ ఒక అందమైన యువతి ఏకాంతంగా కూర్చుని ఉంది. అంత అందమైన యు వతిని రాజు అంతవరకు చూ డలేదు.



ఆ చెట్టూ, పక్షీ ఉన్న చోటు తనకు తెలుసనీ, తను ఇప్పుడే అక్కడికి బయలుదేరుతున్నట్టూ, ఒక సంవత్సరంలోగా చెట్టూ, పక్షితో తిరిగి రాకపోతే, ఈ ప్రయత్నంలో తన ప్రాణాలు పోగొట్టుకున్నట్టు గ్రహించవలసిందనీ, ఆ తరవాత ఆమె తనకు ఇష్టమైన వారిని పెళ్ళాడవచ్చుననీ, అయితే పుట్టే బిడ్డ కోతిలాగా ఉంటాడనీ చెప్పి రాక్షసుడు బయలుదేరి వెళ్ళాడు.

అంతావిన్న రాజు ఆమెను రాజభవనానికి వెంట బెట్టుకువెళ్ళాడు. లేడి పిల్లకు బదులు అందమైన వధువును తీసుకురావడం చూసి రాణులు ఆందోళన చెందారు. కొత్త రాణి పట్ల రాజు చూపిస్తూన్న ఆదరాభిమానాలను చూసి అసూయపడసాగారు. అయితే, కొత్త రాణికి పుట్టిన మగశిశు మర్కోతి ముఖంతో ఉండడంతో చూసి పరమానందం చెందారు!

రాజు ఆమెను సమీపించి పలకరించాడు. ఆమె భయం భయంగా తన వివరాలను తెలియజేసింది. ఆమె ఒక రాకుమార్తె. ఆమె అందచందాలను చూసి మైమరచిన ఒక రాక్షసుడు ఆమె తల్లితండ్రులను హతమార్చి, తనను పెళ్ళాడమని రాకుమార్తెను కోరాడు. అయితే వాడికొకశాపం ఉంది. మానవకాంతను వివాహమాడాలంటే ఆ వధువు విధించే నిబంధనను నెరవేర్చాలి. అలా చేయకుండా వివాహమాడమని నిర్బంధిస్తే వాడి తల బద్దలవుతుంది.

రాకుమారి అంతకు పూర్వమే ఒకానొక దీవిలో బంగారు చెట్టుపై వున్న బంగారు పక్షిని గురించి విన్నది. ఆ పక్షిపాట విన్నవారి క్రూర స్వభావం నశించి, సన్మార్గవర్తనులవుతారని కూడా ఆమె విన్నది. ఆ దీవిలోని బంగారు చెట్టుతో సహా, బంగారు పిట్టను తీసుకురమ్మని రాకుమారి రాక్షసుణ్ణి కోరింది.

రాజు ఆవేదన చెందాడు. తనకు కోతిపిల్ల పుట్టడం అవమానకరంగా భావించాడు. రాణిని అడవిలోని భవనానికి తరలించాడు. అయితే, పరిచారకులతో సహా సకల వసతులూ ఆ భవనంలో ఆమెకు సమకూర్చాడు.

అడవి సమీపంలో ఒక గొప్ప సాధు మహర్షి కుల విద్యాలయాన్ని నడుపుతూ ఉండేవాడు. రాజుగారి ఆరుగురు కుమారులూ అక్కడే విద్యాభ్యాసం చేస్తున్నారు. కొన్నాళ్ళకు వనవాసం చేస్తున్న ఏడవ రాణి కొడుకు కూడా ఆ విద్యాలయంలో చేరాడు. కోతి పిల్లలా ఉన్నప్పటికీ అతడూ రాజకుమారుడే గనక, గురువు అతనికి విద్యనేర్పడం కాదనలేదు. అచిరకాలంలోనే చదువులో అతడు అందరినీ అధిగమించడంతో గురువు పరమానందభరితుడయ్యాడు.

ఆరుగురు అన్నలకూ అతనిపట్ల ఈర్ష్యాసూయలు పెరగసాగాయి. ఒకనాడు విద్యాలయం

లోని గు డిసేలకు నిప్పింటించి, ఆ నేరాన్ని కోతి రాకుమారుడిపై మోపి, తండ్రికి ఫిర్యాదు చేశార్ు. రాజు కోతి రాకువూ ర్ు ణ్ణి ఖైదు చేశాడ్ు. సిభాసిదు ల సివు ˊంలో, అతన్ని ఒక పాత పిడవ లోకి ఎక్కించి సివు ద్ర వు ధ్యంలో విడిచిరవ్మని భటు లను ఆజ్ఞాపించాడ్ు.

రాజాజ్ఞ ని వి షాలలో నెరవేర్చబడింది. అయి తే ఆ తరవాత గు ర్ు షారాజు సివు ానికి వచ్చి, విద్యాలయూ నికి నిప్పింటిచింది ఏడవ రాకువూ ర్ు డు కాదనీ, అతని ఆర్ు గు ర్ు సివతి సోదరులనీ చెప్పాడు.

''ఘ రన్యాయ ం జరిగిపాయి ంది. వెంటనే చిన్న రాకుమారుణ్ణి వెనక్కు తెప్పించండి,'' అన్నార్ు సిభాసిదు లు. అయి నా పిరిస్థితి అప్పి టికే చేయి దాటి పాయి ంది. పిడవ సివు ద్రంలో కను చూ మిాపే ర దాటి పాయి ంది. దు ంటర్ు లైన ఆర్ు గు రిని తగిన విధంగా శి ంచాలని సిభాసిదు లు నినాదాలు చేశార్ు. వారిని శాంతింపి జేయు డానికి, రాజు తన కువూ ర్ు లను ఒక నావలో ఎక్కించి సివు ద్రంలోకి వదిలి రవ్మని భటు లన్ ఆజ్ఞాపించాడ్ు. వాళ్ళెలాగైనా తిరిగి రాగలరనీ, అంతలో సిభలోని న్యాయూ ధి కార్ు ల ధ ర్మావేశం చల్లారగలదనీ రాజు భావించాడు.

ఆర్ు గు ర్ు ఎక్కిన నావ కొన్నాళ్ళకు ఒక దీవిని సివీ పించింది. ఏడవ రాకువూ ర్ు డి పిడవ కూడా అక్కడికే చేరింది. ఆ దీవిలో రెండు నదు లు ప్రిమోసి్తున్నాయి. ఒకటి పాలలా తెల్ల గానూ, రెండవది రక్తంలా ఎర్రగానూ ఉన్నాయి. ఆర్ు గు రి రాకువూ ర్ు లను చూ సిన ఆ ద్వీపి వాసి ఒకడు – రక్తజలం నదిలో ప్రియూ ణం చేయు డం ప్రివూ దకరం; దాని దాపిలు ఒక రాˊ సి డు ఉన్నాడు, అని హె చ్చరించాడు.

కోతిర్ూ షిరాకువూ ర్ు ణ్ణి చూ డగానే ఆర్ు గు ర్ు అన్నదవ్ము్లూ పిరవు సింతోషిం నటిస్తూ, ''నిన్ను వెతు కు్కంటూనే ఇలా వచ్చావు. కని పించావు చాలా సింతోషింగా వుంది. వే వు రు పాల నదిగు ండా ప్రియూ ణం చేసివచ్చావు. మాకు విలువైనదేదీ కనిపించలేదు. ఈ నెత్తుటి నది గు ండా ప్రియూ ణం చేసు అవకాశం నీకిస్తు న్నాము. ఏమైనా లభిస్తుందేమో వెళ్ళి, నీ అదృ ష్టాన్ని పిరీ ంచు కో. ను వ్వు తిరిగి వచ్చేవరకు నీకోసిం వే వు ఇక్కడే వేచిమూటాం,'' అన్నార్ు. ఏడవ రాకుమారుడు ఆ నదిలోకి వెళ్ళగానే, ఆర్ు గు ర్ూ దీవిని వదిలి తిర్ు గు ప్రియూ ణం మొదలుపెట్టారు.

ఏడవరాకువూ ర్ు డు ఉధ తంగా లేచిన అలలను తట్టుకుంటూ, అవి త ప్రియూ సిల కోర్చి వు ందు కు సాగాడు. కొంత దూ రం వెళ్ళాక ఆయనకు బుసలు కొడుతున్నట్టు భయు ంకర శబ్దం వినిపించింది. తల పిక్కకు తిప్పి చూశాడు. బంగారు చెట్టును చుట్టుకుని



మళ్ళీ ఒక ఐదు తలల సర్పం భయంకరంగా నిప్పులు చిమ్ముతూ బుసలు కొడుతున్నది. చెట్టు చివార్న కొమ్మపై ఒక బంగారు పిట్ట కనిపించింది. తన తల్లి చెప్పగా ఆ చెట్టు గురించి అతడు అంతకు పూర్వమే విని ఉన్నాడు. బలాన్నంతా కూడదీసుకుని అతడు అమిత ధైర్యంతో పాము మీదికి ఉరికి కత్తి దూసి ఒక్క దెబ్బతో ఐదు తలలను ఖండించాడు. ఆ మరుక్షణమే బంగారు పిట్ట ఎంతో శ్రావ్యంగా పాడడం



ప్రారంభించింది. ఆ పాట చెవుల సోకగానే, అతని కోతిరూపం పోయి అందమైన రాకుమారుడుగా మారిపోయాడు!


ఆ చిన్ని దీవిలోని జనులందరూ పిట్ట పాట వినడానికి అక్కడికి పరిగెత్తుకువచ్చారు. మరి కొంతసేపటికి ఆ దీవినేలే రాజు తన అందాల కుమార్తెను వెంటబెట్టుకుని సతీ సమేతంగా అక్కడికి వచ్చాడు. విషసర్పాన్ని చంపిన వీరుడికి తన కుమార్తెనిచ్చి వివాహం జరిపిస్తానని అంతకు పూర్వమే రాజు ప్రకటించి ఉన్నాడు. ఆ మాట ప్రకారం ఇప్పుడు తన కుమార్తెను, రాకుమారుడికిచ్చి వివాహం జరిపించి, అందంగా అలంకరించిన నావలో సాగనంపాడు. రాకుమారుడు పాడే బంగారు పక్షితో వున్న బంగారు చెట్టును కానుకగా స్వీకరించి తన రాజ్యానికి తిరుగు ప్రయాణమయ్యాడు. తను వచ్చిన పాత పడవను ఆ నావకు కట్టి, మరీ బయలుదేరాడు.

తన ఏడవ కుమారుడు ఇంత మోహన రూపంతో ఉండడం చూసి రాజు తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. తన కుమారుడి సాహసయాత్రను విన్నా నమ్మశక్యం కాలేదు. అయితే, అతడు వెళ్ళిన పాత పడవ అలాగే ఉంది. కంఠస్వరంలోనూ ఎలాంటి మార్పు లేదు. రాకుమారుడు చెప్పిన మాటలు సత్యమని దీవినుంచి వచ్చిన వాళ్ళు కూడా చెప్పారు.

రాజు అరణ్యవాసం చేస్తున్న తన ఏడవ రాణిని రాజధానికి రమ్మని కబురు చేశాడు. అయితే, ఆమె అందుకు నిరాకరించింది. రాకుమారుడు తన తల్లి ఉంటూన్న అరణ్య భవనం ఎదుట బంగారు పక్షితో బంగారు చెట్టును నాటాడు. రాకుమారుడూ, ఆయన భార్యా కూడా అక్కడే నివసించసాగారు.

సముద్రంలోకి వెళ్ళిన ఆరుగురు రాకుమారుల ఆచూకీ తెలియనే లేదు. కొన్నాళ్ళకు రాజు కూడా మరణించాడు. ఏడవ రాకుమారుడు తల్లినీ, భార్యనూ వెంటబెట్టుకుని రాజధానికి వచ్చి, సింహాసనాన్ని అధిష్ఠించాడు. వారానికోసారి సతీసమేతంగా అడవిలోని బంగారు చెట్టు వద్దకు వెళ్ళి బంగారు పిట్ట పాడే పాటను విని ఆనందించసాగాడు. – (ఎం.డి)

వధువు కోరిన వరుడు!



ఒక గ్రామంలో రాంస్వరూప్ ఠాకూర్ అనే ఒక ధనికుడు ఉండేవాడు. ఆయన భార్య ఒక ఆడ శిశువును ప్రసవించి కన్నుమూయడంతో విషాదగ్రస్తుడయ్యాడు. క్రమేణా ముక్కుపచ్చలారని తన బిడ్డను చూసుకుంటూ, భార్యావియోగ దుఃఖాన్ని మరిచిపోవడానికి ప్రయత్నించాడు. ఠాకూర్ ముద్దులొలికే తన కూతురికి చమేలీ అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచసాగాడు.

చమేలీ ఆ గ్రామంలో అందరి కన్నా చాలా అందంగా ఉండేది. అయితే, తండ్రి చాటున పెరగడం వల్లనో, లేక అతి గారాబం చూపడం వల్లనో ఏమో మరి బయటి ప్రపంచం తెలియని అమాయకురాలుగా పెరిగి యుక్తవయస్కురాలయింది. తన అందచందాలను చూసి, ఎంతటి గొప్పవారయినా సరే, తాను కోరిన వారు తప్పక పెళ్ళాడతారని స్నేహితురాండ్రు చెబుతూ ఉంటే విని తెగ మురిసిపోయేది.

ఆ కాలంలో ఘటకులకు గ్రామంలోని యువకులందరితో మంచి పరిచయాలు ఉండేవి. వారిని గురించిన వివరాలు తెలిసి ఉండేవి. అందువల్ల ధనికుడు ఒకనాడు గ్రామ ఘటకుణ్ణి పిలిచి, తన కూతురికి సరైన వరుణ్ణి సూచించమన్నాడు. ఇద్దరూ కొంతసేపు ఆ విషయంగా చర్చించుకున్నారు. ఘటకుడు కొందరు యువకుల పేర్లూ, వారి వివరాలూ చెప్పాడు. మధ్యతరగతి యువకుడైనా ఫరవాలేదు. వరుడు బుద్ధిమంతుడై ఉండాలని ఠాకూర్ ఘటకుడికి మరీ మరీ చెప్పాడు.


వంటగదిలో రొట్టెలు కాలుస్తున్న చమేలీ వారి మాటలు విన్నది. విసురుగా వెలుపలికి వచ్చి, ''నాన్నా, నేను గ్రామంలో అందరికన్నా శక్తివంతుణ్ణే వివాహమాడతాను. సాదా సీదా మనిషిని చేసుకోను,'' అన్నది.

ఆ మాటకు తండ్రీ, ఘటకుడూ ఆశ్చర్యం చెందారు. ఒక యువతి తన పెళ్ళి విషయంలో ఇంత బాహాటంగా అభిప్రాయం వెలిబుచ్చడం విడ్డూరంగా కనిపించింది.

''యువతులు తమ పెళ్ళి గురించి ఇలా మాట్లాడకూడదు తల్లీ. తగిన వరుడెవరో పెద్దలే నిర్ణయిస్తారు. నీకు అన్ని విధాలా తగినవాడూ, మన అంతస్తుకు తగ్గ వరుడి కోసమే చూస్తు

న్నాను. నువ్వు లోపలికి వెళ్ళు,'' అని సున్నితంగా మందలించాడు తండ్రి.

''అదేం కుదరదు. మీరు చూసే వరుణ్ణి నేను పెళ్ళాడను. నా భర్తను నేనే ఎంపిక చేసుకుంటాను. అయినా, నా ఇష్టాయిష్టాల గురించి ఒక పరకుడికి ఏం తెలుస్తుంది?'' అంటూ కోపంగా ఇంట్లోకి వెళ్ళింది చమేలీ.



మరేం మాట్లాడలేక పరకుడు ఠాకూర్‌కు నమస్కరించి వక్షనంగా అక్కడినుంచి వెళ్ళిపోయాడు. ఠాకూర దిగ్భ్రాంతితో కొంత సేపు అలాగే కూర్చుండిపోయాడు. వంటగది నుంచి ఏడుపు వినిపించడంతో, లోపలికి వెళ్ళి కూతురితో ఈ విషయంగా మాట్లాడి ప్రయోజనం లేదని ఊరుకున్నాడు.

చమేలీ ఆ రోజంతా, రాత్రంతా ఏం చెయ్యాలా అని తీవ్రంగా ఆలోచించింది. ఆఖరికి ఒక నిర్ణయానికి వచ్చింది. తండ్రి నిద్రలేవకముందే లేచి వెళ్ళి గ్రామంలో శక్తిమంతుడైన తగిన వరుణ్ణి వెతకాలనుకున్నది. వరుణ్ణి వెంట బెట్టుకుని ఇంటికి తిరిగి రాగలనన్న గట్టి నమ్మకం ఏర్పరచుకున్నది.

తెల్లవారింది. బావి దగ్గరికి నీళ్ళకు వెళ్తున్నట్టు బిందెను తీసుకుని బయలుదేరింది. బావిగట్టు మీద బిందెను పెట్టి, మరి కొంత దూరం వేగంగా నడిచింది. బాటలో పెద్ద ఊరేగింపు రావడంతో దానిని చూసి అక్కడే ఆగింది.

అందంగా అలంకరించిన గుర్రం మీద ఒక ధనవంతుడు కూర్చుని ఉన్నాడు. గుర్రానికి ముందు కొందరు, వెనక చాలా మంది నడుస్తున్నారు. బాటకు ఇరువైపులా ఉన్న జనం ఆ వ్యక్తికి నమస్కరిస్తూ, జయ జయ ధ్వానాలు చేస్తున్నారు.


ఆ గుర్రం మీది వ్యక్తి ఈ రాజ్యాన్నేలే రాజై ఉంటాడా? అని చమేలీ ఆలోచించసాగింది. ఆమె ఇంతకు ముందెన్నడూ రాజును చూసి ఎరుగదు. ఎలా ఉంటాడో తెలియదు. అయినా రాజేగనక అయితే నిజంగానే శక్తిమంతుడు కదా అనుకున్నది చమేలీ. మనిషి కూడా మంచి శరీర సౌష్ఠవంతో చాలా చక్కగా ఉన్నాడు. అయినా తనను వివాహమాడడానికి అంగీకరించగలడా?

చమేలీ ఊరేగింపు వెంట కొంత దూరం నడిచింది. ఊరేగింపు ఒక తటాకాన్ని సమీపించింది. గుర్రం మీద ఉన్న వ్యక్తి చూపులు రావిచెట్టు కింద కూర్చున్న ఒక సాధువు మీద పడ్డాయి. ఆయన చుట్టూ కొందరు భక్తులు ఉన్నారు.

గుర్రం మీది వ్యక్తి, గుర్రందిగి వినయంగా సాధువును సమీపించి సాష్టాంగ నమస్కారం చేశాడు. తర్వాత లేచి సేవకులు తెచ్చిన ఫల పుష్పాలు తీసి సాధువు పాదాల ముందు ఉంచాడు. సాధువు ఆయన్ను రెండు చేతులతో దీవించాడు. ఆ తరవాత ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించాడు.

తను ఇంతవరకు గొప్ప శక్తివంతుడని అనుకుంటూన్న రాజు నిజంగానే శక్తివంతుడైతే, ఈ సాధువు పాదాలపై పడి ఎందుకు మొక్కుతాడు? అంటే ఈ సాధు మహారాజుకన్నా శక్తిమంతుడై ఉండాలి కదా? అని చమేలీ ఆలోచించింది. అయితే, ఆమెకు ఈ సాధు మహనీయుడు వివాహమాడలేడేమో అన్న అనుమానం కూడా కలిగింది. అయినా, సాధు మహాంతటి శక్తివంతుడు మరొకడు తారసపడక పోతాడా అన్న నమ్మకం కూడా ఆమెలో కలిగింది. ఆ తటాకం వద్దే కాచుకూర్చున్నది.

కొంతసేపటికి సాధు మహాత్ముడి భక్తులందరూ వెళ్ళిపోయారు. సాధువు లేచి పళ్ళూ, పుష్పాలూ తీసుకుని దాపులనున్న గుడికేసి నడిచాడు. చమేలీ మెల్లగా సాధువును అనుసరించి వెళ్ళింది. సాధువు గుడిలోపలికి వెళ్ళి, దీపం వెలిగించి తాను తెచ్చిన ఫల పుష్పాలను విగ్రహం ముందుంచి నమస్కరించాడు. వెలుపలికి వచ్చి, గుడిని మూడు సార్లు ప్రదక్షిణం చేసి వెళ్ళిపోయాడు. సాధువే ఇలా చేశాడంటే గుడిలో ఉన్న దైవ విగ్రహమే అతనికన్నా శక్తివంతమైనదై ఉండాలని చమేలీ భావించింది.



గుడిలోని దేవుణ్ణే భర్తగా భావించి అక్కడే ఉండి పోవాలన్న నిర్ణయానికి వచ్చింది. విగ్రహానికి కొద్ది దూరంలో కూర్చుని కళ్ళు మూసుకుని విగ్రహానికి మానవ రూపం ఎప్పుడు వస్తుందా అని ఆశతో ఆలోచించసాగింది. కొంతసేపటికి ఆమె మెల్లగా కళ్ళు తెరిచింది. ఒక కుక్క విగ్రహం ముందున్న ఆహార పదార్థాలన్నిటినీ తింటూ కనిపించింది. దేముడు కుక్క రూపం దాల్చాడా అనుకుంటూ ఉండగానే కుక్క వెలుపలికి పరిగెత్తింది.

చమేలీ దానిని వెంబడించి వెళ్ళింది. కుక్క కొంతసేపటికి ఒక ఇంటిని సమీపించి, ఆ ఇంటి యజమాని ఎదుట తోక ఆడిస్తూ కూర్చున్నది. యజమాని దానిని ఆప్యాయంగా నిమురుతున్నాడు. ఆహా, కుక్కగా మారిన దేముడికన్నా, కుక్క యజమాని శక్తివంతుడు! సందేహం లేదు, అని నిర్ణయించింది చమేలీ. అతడొక రైతు. అతడు కొంతసేపటికి లేచి పారా పలుగూ తీసుకుని వెళ్ళి ఇంటి దాపులనున్న పొలంలో ఒక మూల తవ్వసాగాడు. తన తండ్రి మట్టికుప్పై జలు చేయడం చమేలీ మనసులో తళుక్కున మెరిసింది.

ఆహా ఇంత కఠినమైన నేలను సునాయాసంగా తవ్వి అవతల పారేస్తున్నాడంటే ఇతడే అందరికన్నా శక్తిసంపన్నుడన్న నిర్ణయానికి వచ్చిన చమేలీ, రైతు పాదాలపై బడి, "ఈ గ్రామంలో అందరికన్నా శక్తివంతుడివి నువ్వే. నన్ను నీ భార్యగా స్వీకరించు. నిన్నూ, నీ పొలాన్నీ కనిపెట్టుకుని ఉంటాను," అన్నది.

రైతు ఆశ్చర్యపోయాడు. ఆమె చెప్పినదంతా విన్నాడు. అందమైన ఆమె ముఖంకేసి చూస్తూ, "చమేలీ, నిన్ను నా భార్యగా అంగీకరిస్తున్నాను," అన్నాడు ఎంతో ఆనందంగా.

THE ADVENTURES OF G-man

THE DAILY

THE BIG THIRST

ఈ పెద్ద దాహం
భాగం - 1

G-man కి శక్తినిచ్చేది





Visit: www.parleproducts.com

TERROLENE
THE MASTER OF DARKNESS

బాగా డబ్బున్న, శక్తివంతుడైన టెర్రోలీన్, నేర భయవిహ్వలిత విశాల సామ్రాజ్యానికి అధిపతి. చట్టానికి కట్టుడివేస్తున్నట్టుగా చెలామణీ అవుతూ పిల్లన్ని అపహరించి వాళ్ళ జీవాధార శక్తిని శాశ్వతమైన యవ్వనాన్ని పొందేందుకు వినియోగించడం కోసం.

టెర్రోలీన్ యొక్క స్మోకింగ్ పైప్, వదలే గ్యాస్, తన విరోధిని పడగొట్టగలుగుతుంది. ఆ పైప్ చివరనగల విరుగుడు వలన ఆ దుష్ప్రభావం అతడిపై పడదు.

టి-టవర్
టెర్రోలీన్ యొక్క ప్రధాన కార్యాలయం. దాన్లో హై-టెక్ ఆయుధాలూ, న్యూక్లియర్, కెమికల్, బయలాజికల్ యుద్ధయంత్రాంగపు లేబ్స్, టార్చర్ ఛాంబర్స్, చీకటికొట్లు భూమి లోలోపలగా ఉన్నాయి.

టెర్రోలీన్ నియంత్రణ క్రింద, తరిఫీదైన ఆగంతకుల దళం, అంగరక్షకులూ, రోబోమెన్ ఉన్నారు. మృత్యువుపాలుచేసే ఆయుధాలతో, టెర్రోలీన్ యొక్క కుతంత్రాల కోరికలను నెరవేర్చడానికి ఎల్లవేళలా సంసిద్ధం.

తన పాపిష్టి పథకాలకి డబ్బుకోసం, అతడు డ్రగ్స్‌నీ, కల్తీ ఆహారద్రవ్యాల్నీ మార్కెట్ చేస్తాడు.

అతని చేతికర్రలోగల చిన్న స్క్రీన్‌లో తన సామ్రాజ్యంలో జరిగేవి చిత్రాలుగా కనిపిస్తాయి.

టెర్రోలీన్ బట్టలు సీల్‌టన్ అనే ఉక్కు తీగలూ ప్రతి నూలుతో చేయబడతాయి. అణువిస్ఫోటంలో వాట క్రీజ్ పోగొట్టుకోవు.

అచ్చంగా తనలాగే టెర్రోలీన్ సోదరుడి లాగే కనిపించే ఆ వ్యక్తిని చూసినది అతికొందరు. వాళ్ళెవరూ సజీవంగా లేరు.

హఠాత్తుగా తప్పించుకోడానికి టెర్రోలీన్ షూజ్‌లో, శక్తిగల జెట్స్, లోపలే అమరివున్నాయి.

G-man కి శక్తినిచ్చేది



Visit: www.parleproducts.com



SURYARAJ

ఇండియన్ ఆర్మీ 4వ రెజిమెంట్ ఆఖరి యుద్ధాన్ని చేసారు ఆ రోజున.
హిమాలయాల ఎత్తుల్లో శత్రువు దొంగదెబ్బ తీసి వ్యూహంలోకి చొరబడుతూ.

ఆ మారణహోమంలోంచి బతికి బయటపడ్డది సూర్యరాజ్ మాత్రమే.

ఒంటరిగా,

గాయాలతో,

అలసి సొలసి,

ఎంతో చలిలో.

పార్లే-జీ యొక్క ఎమర్జన్సీ సప్లై ఆయుధంగా, బతకాలనే బలమైన కోర్కెతో,

ఇప్పుడతడు కొత్త శత్రువులైన నిర్దాక్షిణ్య ప్రకృతి

శక్తులతో సంఘర్షిస్తున్నాడు.

రెండు వారాల తర్వాత,

సూర్యరాజ్ దగ్గర సప్లైస్ లేవు...

మనోబలం లేదు...

అనామకమైన కొండల్లోకి క్షీణస్థితిలో ఉన్నాడు.

అప్పుడు,
పయనిస్తున్న ఒక గోళం
తలేస్తే పడుతుంది
అనాయాచితంగా.

మందకొడిగావున్న ఆ శరీరాన్ని
ఎక్కడో విడిచిపెట్టిన ఒక
అంతరిక్షనావలోకి
తీసుకెళుతుంది.

వదిలేసిన ఆ అంతరిక్ష నావలో,
మరో లోకపు శక్తి రూపం
మేజర్ సూర్యరాజ్ పైన
అనేక టెస్టులు చేస్తుంది.

భవిష్యవాణి చెప్పిన
వ్యక్తి ఇతడేనా?

అతని ఆత్మ పవిత్రమేనా?

ఇతడి మనసు దిట్టమేనా?

సహాయం కోసం లోకపు
ఆర్తనాదానికి జవాబు ఇతడేనా?

ఈ సాహసకృత్యాల్ని చేసేందుకు అతడు తగునా ?

అతడు
మంచికోసం
పోరాడగలడా?

చూస్తే అలాగే
అనిపిస్తోంది...

కాని మొదట అతన్లో పరివర్తన తేవాలి ఇలా...

G-man కి శక్తినిచ్చేది





Visit: www.parleproducts.com


చెడుని విధ్వంసం చేసేవాడు.




Parle-G

జీ-మేన్ తన శక్తి కిరణాలను రిమ్మోత్తించడానికి,
కాపాడటానికీ, పట్టుకోడానికీ
వినియోగిస్తాడు, చంపడానికి కాదు.

ఈ కిరణాలు మూడు
స్థాయిల్లో ఉన్నాయి

నీలికిరణం - బలమైనది
పసుపుపచ్చకిరణం - తీవ్రమైనది
ఎర్రకిరణం - అతితీవ్రమైనది

జీ-బ్యాండ్, ప్రపంచంలో జరిగే ఘాతుకకృత్యాల సంకేతాన్నిస్తుంది.
భూమి చుట్టూ పరిభ్రమించే వ్యోమ నేత్రాలతో గోళంతో, ఉపగ్రహాలతో.

సూర్యరాజ్ తన ట్రెయిలర్ స్థావరంతో
ఎల్లవేళలా సంప్రదిస్తాడు అదొక చిన్న
అంతరిక్ష నావ. ఆ వాహనం, సంకేతాల్ని
అందుకుంటుంది, పంపిస్తుంది.

జీ-మేన్, స్పెషల్ ఫార్ములా పార్లే-జీ
బిస్కట్స్‌నుంచి తన శక్తులని పొందుతాడు.

ఘాతుక కృత్యాలతో తలపడనప్పుడు,
జీ-మేన్ యొక్క ఉనికి మేజర్ సూర్యరాజ్,
స్కూల్‌లో ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్.,
విద్యార్థులు అతన్ని ప్రేమిస్తారు, గౌరవిస్తారు.

G-man కి శక్తినిచ్చేది





Visit: www.parleproducts.com

5వ క్లాసు

ఉదయం
8 గం.

సైన్స్

నీటికిగల మూడు
స్థితులేమిటి?

మంచు

నీరు

ఆవిరి

ఈ క్షణంలోనే, భూమిలోపల, మనకు తెలిసిన కెమిస్ట్రీ
సవాలు చేయబడుతోంది.

అధిక ఒత్తిడులు

కరిగిన శిల

ఇంకా జీవస్థ శిలారూపంలో వున్న ఓ పరగ్రహ జీవపు అవశేషాలు...

ఈ మూడూ కలిసి నీటి తలంపై పనిచేస్తూ...

నీటిది ఓ నాలుగో స్థితిని సృష్టిస్తున్నాయి...

మంచు, నీరు, ఆవిరి, ఇంకా
పరగ్రహ జీవపదార్థాల ఓ
అస్థిర సంయోగం

ఇందులో గొప్పేముంది?
ఇది ఇంకా నీరే కదా అని
చాలా మంది అంటారు....

కాని, చాలామంది తమ
నీరు సామాన్యమైందని
అనుకుంటారు...

ఇవాల్టి వరకూ.



కి శక్తినిచ్చేది





Visit: www.parleproducts.com



ఓ సంభవనీయంకానట్లు అనిపించే ఓ మామూలు సంఘటన..



ఇది భూగ్రహపు పూర్తి నీటి వనరులని విషపూరితం చేసింది



ఈ అస్థిరమైన నీటివంటి ద్రవం ఎలాగో విస్తరించేస్తోంది, ఏ నిషేధమూ లేకుండానే



ప్రతి జీవప్రాణీ ప్రభావితమైంది





The Big Thirst

ఈ పెద్ద దాహం



కి శక్తినిచ్చేది





Visit: www.parleproducts.com



నగరంలోకి దాహం తీర్చేందుకై నీటిని ప్రసరణ చేసే పైపులు....
ఇప్పుడు మరణాన్ని మోసుకొస్తున్నాయి.



నాకు అంతగా బాగోలేదు
నాక్కూడా
AARGGH






AARGGH
GGH
మరణం ఒక్కటే మార్గమేమో



OOMFFP
వీటి లక్షణాలు: మూర్ఛతో కొట్టుకోవడం, గుండె కొట్టుకోవడం క్రమంగా లేకపోవడం, కడుపులో బిగపట్టడం, వాంతులు, జ్వరం, అతిసారం, అమితంగా చెమట పట్టడం.



G-man
కి శక్తినిచ్చేది



Parle-G





BLIP BLIP

BLIP BLIP

సారీ టీచర్‌గారూ, నేను మరోచోటకి వెళ్ళాలి

నేను మీతో ఏకాంతంగా మాట్లాడాలి, మేజర్


ఆర్బ్ ఈ సంగతులన్నీ క్లుప్తంగా మేజర్ సూర్యరాజ్‌కి తెలుపుతుంది
ప్రపంచమంతటా గల నీరు ఏదో తెలియని కారణంవల్ల కలుషితమైపోయింది
ఇవిసూక్ష్మజీవులా? పరాన్నభుక్కులా? రసాయనాలా? లేదా ఇవి పరమాణు అవశేషాలా?


మాకింకా తెలియదు. ప్రపంచమంతటి నుండి వచ్చిన ఈ శాంపిల్సుని నేనింకా విశ్లేషిస్తున్నాను.


నగరపు వాటర్ ట్యాంక్ ఒక్కటే ఈ ఇన్ఫెక్షన్‌కి అతి దగ్గర్లో వుంది
అయితే నా దర్యాప్తు అక్కణ్ణుంచే ఆరంభిస్తాను


Parle-G
ఈ పరీక్షల గురించి నాకు చెప్పు
జీ-మాన్ ఈ నీటి సమస్యనుండి ఈ ప్రపంచాన్ని రక్షించగలడా? వచ్చే సంచికలో చూడండి


Parle-G



లాల్ బహదూర్ శాస్త్రి

- చిన్ననాటి ముచ్చట్లు

*జవహర్‌లాల్ నెహ్రూ తదనంతరం **1964** వ సం.లో భారతదేశ ద్వితీయ ప్రధానమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన లాల్ బహదూర్ శాస్త్రి, వంద సంవత్సరాల క్రితం జన్మించారు. ప్రస్తుతం **(2004-2005)** దేశవ్యాప్తంగా ఆయన శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నాం.*

లాల్ బహదూర్ శాస్త్రి 1904 అక్టోబర్ 2వ తేదీ, ఉత్తర ప్రదేశ్‌లోని మొఘల్ సరాయ్ అనే చిన్న పట్టణంలో జన్మించారు.

ఆయన మూడు నెలల శిశువుగా ఉన్నప్పుడు ఒక విచిత్ర సంఘటన జరిగింది. శిశువుగా ఉన్న ఆయన్ను తీసుకుని తల్లి పవిత్ర గంగా స్నానానికి వెళ్ళింది. పర్వదినం కావడంతో స్నానఘట్టం వద్ద భక్తుల రద్దీ మరీ ఎక్కువగా వుంది. ఆ సమయంలో శిశువు ఆమె చంక నుంచి జారి కిందవున్న ఒక బుట్టలో పడిపోయాడు. ఆ బుట్ట ఒక పశువుల కాపరిది. సంతానం లేని ఆ పశువుల కాపరి బిడ్డను దేముడిచ్చిన కానుకగా భావించి అమితానందంతో ఇంటికి తీసుకువెళ్ళాడు. అయితే, పోలీసులు ఆ బిడ్డను వెతికి పట్టుకుని, తల్లి వద్దకు చేర్చారు.

లాల్ బహదూర్ తండ్రి ఒక బడిపంతులు. బహదూర్‌కు పద్దెనిమిది నెలలు నిండకముందే తండ్రి కాలం చేశాడు. అందువల్ల బహదూర్ చదువుకోవడానికి కాశీలోవున్న మావయ్య ఇంటికి చేరాడు. అతన్ని ఇంట్లో అందరూ ప్రేమతో 'నాని' (చిన్నా) అనిపిలిచేవారు. లాల్ బహదూర్ వేసవి మండుటెండలో కూడా పాఠశాలకు మైళ్ళ కొలది దూరం కాలినడకనే వెళ్ళేవాడు.

ఆయన బాల్యంనుంచే ధైర్యం, సాహసగుణం, ఓర్పు, నిస్వార్థం మొదలైన ఉన్నత గుణాలను అలవరచుకున్నాడు. ముఖ్యంగా ధైర్యం, స్వాభిమానం చిన్ననాటి నుంచే ఆయన మనస్సులో బాగా వేళ్ళూనాయి.

కాశీలో చదువుకుంటూ ఉన్నప్పుడు ఒకనాడాయన స్నేహితులతో కలిసి గంగానదికి ఆవలి తీరంలో జరుగుతున్న వేడుకలు చూడడానికి వెళ్ళాడు. తిరిగి వచ్చేటప్పుడు పడవవాడికి చెల్లించడానికి ఆయన వద్ద డబ్బులు లేవు. ఆ సంగతి బయటపెట్టి స్నేహితులను సాయం అడగడానికి ఆయన స్వాభిమానం అడ్డొచ్చింది.




అందు వల్ల ఫ్లూ డో కంటికి తెలియ్వ కుండా అక్కడి ను ంచి జార్ర కున్నాద్ర . స్నుహీతు లందర్లూ పిడవలోకి ఎక్కార్ర గాని, లాల బ హిద్రూ ర్ తవు వెంటలేదన్న విషియ్వ ం గ్రహించ లేదు . పిడవ వు ంధ్ర కు సాగింది. ఆ తరవాత లాల బహిద్రూ ర్ నదిలోకి ధ్రూ కి, స్నుహీతు లు ఆశ్చర్యంగా ఛ్రూ స్తొ్ుండగా ఈధ్ర కుంటూ అవ తలిగట్టు చేరాద్ర .



లాల బహిద్రూ ర్ పొట్టివాడే అయ్యి నా చాలా ద ఢుంగా ఉండేవాద్ర . ఆయ్వ నలోని ఆత్మస్థైర్యం అంతకన్నా బలమైనది. ఆరేళ్ళ కుర్రాడుగా ఉన్నప్పుడ్ర అతద్రు స్నేహితు లతో కలిసీ ఒక పళ్ళ తోటలోకి వెళ్ళాద్ర . స్నుహీ తు లందర్లూ చెట్లపైకి ఎక్కారు. లాల్ బహద్రూ ర్ వ్రూ త్రం కింద నిలబడ్డాద్ర . తోటవ్రూ లి వస్తున్నాడని తెలియ్వ గానే, చెట్ల మీదున్న పిల్లలు కిందికి ధ్రూ కి పారిపోయ్రూ ర్ర . లాల బహిద్రూ ర్ వ్రూ త్రం పూలు కోస్తూ, తోట మాలి చేతికి దొరికి, దెబ్బలు తినిభోర్ర న ఏడ్చాడ్ర . ఆ తరవాత తోటవ్రూ లి బహి ద్రూ ర్ను ఫిలానా అనిర్ర ర్తించి, "నాయ్వ నా, న్ర మ్వా అనాథ మంకదా? వు రింత జాగ్రత్తగా నద్ర చు కోవాలి," అని గ్రావ్ర తో హెచ్చరించి వదిలే శాడ్ర . ఆ వ్రూ టలు ఆయ్వ న జీవితాంతం వు రచిపోలేద్ర .

లాల బహిదు:ర్ శాస్త్రి మొదట జవహిర్ లాల వు ంత్రి వు ండలిలో కీలకమైన రైల్వే శాఖ, హోం శాఖ వు ంత్రి పిదవులను చేపిట్టి సివు ర్థవం తంగా నిర్వహించారు. నెహ్రూ వు రణానంతరం ఆయ్వ న భారత ప్రిధాని అయ్యా ్యర్ర . 1966 జనవరి 10వ తేదీ తాష్కెంటలో జరిగిన చారిత్రాత్మకవైన భారత-పాకిస్తాన శాంతి ఒప్పిందంలో సింతకం చేసీన కొన్ని గంటల లోనే తీవ్రమైన గుండెపోటుకులోనై అసువులు బాశార్ర . ఆయ్వ న గౌరవార్థం 'విజయ్వ ఘట' స్మారక చిహ్నాం నిర్మించార్ర . 1965వ సిం.లో జరిగిన భారత-పాకిస్తాన య్వు ద్ధ సివు య్వ ంలో దేశప్రిజలకు ప్రిధానవు ంత్రిగా ఆయ్వ న అందిం చిన 'జైజవాన, జైకిసాన' అనే నినాదాన్ని స్మారక చిహ్నాంపై చెక్కారు.



జ్ఞాతివైరం

పూర్వం కాశీరాజ్యాన్ని పాలించిన బ్రహ్మ దత్తుడికి, నూరుగురు కొడుకులు. అందరిలో కడగొట్టువాడి పేరు సంవరుడు. రాజు తన కొడుకులలో ఒక్కొక్కణ్ణి ఒక గురువు దగ్గిరకు విద్యాభ్యాసానికి పంపాడు. చిన్నవాడైన సంవరుడికి బోధిసత్వుడు గురువు.

కొంతకాలం తరవాత రాజకుమారులకు గురువులైన వాళ్ళందరూ, తమ శిష్యులను రాజు దగ్గిరకు తీసుకుపోయి, ''మహారాజా, తమ పుత్రులు సకల విద్యా పారంగతులయ్యారు,'' అని చెప్పి, రాజు నుంచి సన్మానాలు పొందారు.

రాజు, తన కుమారులను రాజ్యంలోని వివిధ ప్రాంతాలకు పాలకులుగా ప్రకటించాడు. సంవరుడు, గురువుతో, ''నా తండ్రి, నా అన్నలకు లాగే, నాకూ రాజ్యంలోని ఏదో ఒక ప్రాంతాన్ని ఇచ్చి, పరిపాలకుడుగా వెళ్ళమంటే, నేనేంచేయాలి?'' అని అడిగాడు.


శిష్యుడి ప్రశ్నకు బోధిసత్వుడు, ''నాయనా, నీ తండ్రి ఒకవేళ నీకు రాజ్యం ఇస్తానంటే, అందుకు అంగీకరించకు. నీ అన్నలందరూ, తండ్రిని వదిలి తలా ఒక ప్రాంతం వెళ్ళిపోయారు. తండ్రిని కనిపెట్టుకుని ఉంటూ, ఆయన్ను సేవించటం, నీ విధి,'' అన్నాడు.

రాజు ఒకనాడు బోధిసత్వుడి ఆశ్రమానికి వచ్చాడు. సంవరుడు తండ్రికి నమస్కరించి, గురువు పక్కన నిలబడ్డాడు. రాజు, అతణ్ణి, ''బాబూ, నీ విద్య పూర్తయిందా?'' అని అడిగాడు.

''నాన్నగారూ! గురువుగారి దయ వల్ల అన్ని విద్యలూ నేర్చుకున్నాను,'' అన్నాడు సంవరుడు.

''అలా అయితే, నువ్వూ పరిపాలించేందుకు, రాజ్యంలో నీ ఇష్టమైన ప్రాంతాన్ని కోరుకో,'' అన్నాడు రాజు.

''నేను అందరిలోనూ కడగొట్టువాడిని. నేను రాజ్యం పంచుకుపోతే, మిమ్మల్ని కనిపెట్టుకుని ఉండేవారెవరు? నాకు రాజ్యంతో పనిలేదు. మీకు సేవచేస్తూ, కాలం గడపటమే నేను కోరుకునేది,'' అన్నాడు సంవరుడు.



రాజు ఆ జవాబు కు చాలా సింతోషించాడు. సింవర్ధు ఆనాటి నుంచీ తండ్రి దగ్గరే మూడ సాగాడు. అవసిరం అయ్యి నప్పుడు అతడు బోధిసిత్త్వుడి సిలహాలు పొందు తూ ఉండేవాడు.

ఒకసారి బోధిసిత్త్వుడి సిలహాప్రకారం సింవర్ధు కొంత బీడు భూ మి ని బాగు చేయించి, అందులో పూలచెట్లనూ, ఫల వృ లనూ పెంచి, దాన్ని చక్కని ఉద్యానవనంగా తయారు చేశాడు.

మ రొకసారి తండ్రి అను మ తి తీసు కుని సింవర్ధు నగరంలోని అన్ని వర్ణాలవారికీ సింతర్పణ చేయి ంచాడు. తరవాత రాజా శ్రితు లకూ, రాజ్యంలోని కాల్బల, అశ్వదళ సైనికులకూ గొప్పగా విందు చేశాడు. విదే శాల ను ంచి వచ్చే రాయు బార్లు లకూ, వర్తకు లకూ సౌకర్యం కోసిం, అన్ని వసితు లూ గల చక్కని భవనాలు కట్టించాడు. సింవర్ధు డి కీర్తి ప్రతిష్ఠలు ఎంతగానో పెరిగిన్నై

ఇలా కొంతకాలం గడిచింది. బాగా వృద్ధుడైపోయిన రాజుకు అవసానకాలం సమీపించింది. ఆయన మ ంత్రు లను పిలిపించి, "నా తదనుతరం, నా నూ ర్గు గ ర్గ మిత్రు లలో ఎవరికైనా సింహాసినం ఎక్కే హక్కున్నది. కనక, మీ రు బాగా ఆలోచించి వారిలో అర్హుడైనవాడికి పట్టం కట్టండి," అని చెప్పాడు.

రాజు చనిపోయాక, మ ంత్రు లందరూ చర్చించు కుని, సింహాసినం ఎక్కదగిన వాడు సంవరుడే అని నిర్ణయించి, అతడికి వైభవంగా రాజ్యాభిషేకం చేశారు.

సింవర్ధు తన తండ్రి తదనంతరం రాజవటం, మి గిలిన తొంభైతొమ్మిదిమ ంది రాజకుమా రు లకూ కోపకారణం అయ్యి ంది. వాళ్ళం దరూ కూడబలు క్కుని, ఒక దూ త ద్వారా సింవర్ధు డికి సింహాసినం వదు లు కోమ ని హెచ్చరిక పంపి, సైన్యాలతో వచ్చి, కోటను ము ట్ట డించారు.

సంవరుడు, ఈ సంగతి గురువైన బోధిసిత్త్వుడికి తెలియ చేశాడు. బోధిసిత్త్వుడు అతడితో, "సోదరు లతో కలహించటం మ హా పాపం. అందు వల్ల నీ తండ్రి ఆస్తిని నూ రు భాగాలు చేసి, నీ అన్నలకు ఎవరి భాగం వాళ్ళకు ఇచ్చెయ్యి," అన్నాడు.

సింవర్ధు అలాగే చేశాడు. ఈ సిత్ప్ర వర్తన అందరిలోకి జ్యేష్ఠుడైన ఉపాసితు డికి చాలా ఆశ్చర్యం కలిగించింది. అతడు, తన తమ్ము ళ్లతో, "సింహాసినాన్ని సొంతం చేసు కోవటం ద్వారా, తమ్ము డు శత్రు వయ్యాడని భావించి, దాడిచేయ వచ్చాం. కాని, అతడు న్యాయ ంగా ప్రవర్తించటం ద్వారా, ప్రజలందరి

మెప్పు పొందాడు. అలాంటి వాడిపైన మనం యుద్ధం చేయటం ఎలా?'' అన్నాడు.

''అయితే, ఇప్పుడు మనం చేయవలసిందేమిటి?'' అని అడిగాడు తమ్ముళ్లలో ఒకడు.

''మన తమ్ముడితో రాజీపడటం ఉత్తమ మార్గంగా, నాకు తోస్తున్నది. తండ్రిగారి సింహాసనానికి మనం అందరం హక్కుదార్లలం అన్న మాట నిజమే. కాని, అందరం రాజ్యానికి రాజులం ఒకేసారి కాలేం కదా. అందువల్ల సంవరుడిని రాజుగా అంగీకరించి, మనకు వచ్చిన రాజ్యభాగాలను, తిరిగి అతడి పరం చేయటం న్యాయం అనిపించుకుంటుంది,'' అన్నాడు ఉపోసితుడు.

ఆ మాటలకు తమ్ముళ్లందరూ తమ సమ్మతి తెలిపారు. వెంటనే వాళ్ళందరూ తమ సైన్యాలతో సంవరుడికి జేజేలు పలుకుతూ, నగరం ప్రవేశించారు. సింహాసనాసీనుడై వున్న సంవరుడు, అన్నలందరికీ స్వాగతం చెప్పి, వాళ్ళకు ఉచితాసనాలు ఏర్పాటు చేశాడు.

ఉపోసితుడు సంవరుడితో, ''తమ్ముడూ, నీ ధర్మగుణం వేనోళ్ళ కీర్తించదగింది. అందరితోనూ ఇంత మంచిగా వుండగలశక్తి, నీకెలా అలవడింది?'' అన్నాడు.

''అన్నా! మవ్వనే ఆ శక్తి, బహుశా నేను తోటి మానవులెవర్నీ ద్వేషించని కారణంగా కలిగి ఉంటుంది. ఇక రాజ్యపాలన విషయంలో, పరివారానికి ఎప్పటికప్పుడు జీతాలు పూర్తిగా ఇచ్చేస్తాను. మన రాజ్యానికి వచ్చే రాయబార్లనూ, వర్తకులనూ తగిన విధంగా గౌరవిస్తాను. ప్రజల క్షేమమే, నా క్షేమంగా భావిస్తాను,'' అన్నాడు సంవరుడు.

అప్పుడు ఉపోసితుడు, మిగిలిన తన తమ్ముళ్ల అందరి పక్షానా సంవరుడిని దీవించి, ''ఇదేవిధంగా ధర్మమార్గాన రాజ్యం పాలిస్తూ, కీర్తిగడించు. నీ అన్నలమైన మేమందరమూ, నీకు సహాయంగా ఉంటూ శత్రు భయం లేకుండా చూస్తాము. ఈ భూలోకంలోనే, నీమా దేవేంద్రపదవి అనుభవించు,'' అన్నాడు.

బోధిసత్వుడి శిష్యుడైన సంవరుడు, ఈ విధంగా అన్నల మంచి ప్రేమాదరాలూ, ప్రజల మంచి గౌరవమర్యాదలూ పొందాడు. ఆ తరవాత ఎంతోకాలం ప్రజాక్షేమంగా రాజ్యపాలన చేసి, గొప్పరాజన్న కీర్తిగడించాడు.





విష్ణు కథ

రాముడు కోదండాన్ని ఎక్కుపెట్టగానే, పరశురాముడు, "రఘురామా! ఇకనుండి క్షత్రియులపై పగ విడిచి ప్రశాంతంగా తపస్సు చేసుకొంటాను. నేనిచ్చిన కోదండం నీదే! నీవు కోదండరాముడివి!" అని చెప్పి వెళ్ళాడు.

అయోధ్యానగరం నూతన వధూవరుల ఆగమనంతో కళకళలాడింది.

సీతారాములు ఒకే ఒక్క పరిపూర్ణ స్వరూపంగా అనురాగ సామ్రాజ్య సింహాసనం అలంకరించారు.

ఒకనాడు రాముడు, "సీతా! ఈ రాజప్రాసాదంలోకంటే, మనం సుందరవనాల్లో విహరిస్తుంటే ఇంకెంత ఆనందంగా ఉంటుందో! వనలక్ష్మిలాగ నువ్వు కనిపిస్తుంటే ..." అని అంటూ ఉంటే సీత బుగ్గలు ఎరుపెక్కాయి. వారికి రోజులు మధురంగా గడుస్తున్నాయి.

కొంత కాలానికి దశరథుడికి దుర్నిమిత్తాలు తోచాయి. ఉల్కలు రాలుతూ కనిపించాయి. అతనికి మునిదంపతుల శాపం గుర్తు వచ్చింది. ప్రాణభయం పట్టుకుంది.

రాముడికి వెంటనే పట్టాభిషేకం చెయ్యాలని నిశ్చయించి వసిష్ఠుడిచేత ముహూర్తం పెట్టించాడు.

అక్కడ సత్యలోకంలో బ్రహ్మ పద్మాసనంలో చిదానందంగా ఉన్నాడు. సరస్వతి వీణపై రాగమాలిక ఆలపిస్తున్నది.

నారదుడు, అతని వెనక దేవతలు వచ్చారు. నారదుడు, "రాముడు సింహాసనం ఎక్కి కూర్చుంటే రాక్షస నిర్మూలనం ఎలా జరుగుతుంది? అని దేవతలంతా తల్లడిల్లుతున్నారు!" అన్నాడు బ్రహ్మతో.

బ్రహ్మ సరస్వతి వంక చూశాడు. సరస్వతి మందహాసంతో, "జరగవలసింది జరగక



మానవు కదా, నారదా! త్రికాల వేత్తమామదు గో అటు చూడు! నీకు వారసు రాలు మంథర కైకేయి మందిరానికి వెళ్తున్నది!'' అన్నది.

దేవతలూ, నారదుడూ క్రిందికి భూమి మీదకు చూశారు. గూని మోసుకొంటూ మంథర గొణుక్కొంటూ వెళ్తాన్నది.

నారదుడు, ''అమ్మా, వాగ్దేవీ! లోక కల్యాణార్థం వాళ్ళ నోట ఎలాంటి వాక్కులు పలికిస్తావో మరి! అంతా నీ దయ!'' అని వెళ్ళాడు.

గూనిమంథర కైకేయితో అరణంగా వచ్చిన నమ్మిన మనిషిదాసీ. అప్పుడే నిద్రలేస్తున్న కైకేయి ని జాలిగా చూస్తూ నిలబడ్డది.

కైకేయి, ''ఏమిటి, మంథరా, అలా దిగాలుగా నిల్చున్నావు!'' అనడిగింది.

''ఏం చెప్పమంటావు, తల్లీ! రేపు రాముడికి పట్టాభిషేకమట! పట్టాభిషేకం!!'' అంది మంథర.

కైకేయి తన మెడలోని ముత్యాల హారం తీసి మంథరమెడలో వేస్తూ, ''ఎంత మంచి వార్త తెచ్చావే, మంథరా!'' అంటూ ఆనందం పట్టలేకపోయింది.

మంథర పేదవి విరుస్తూ, '' అయ్యో, కైకేయి! ఎంత అమాయకురాలివి పాపం! ఒట్టి వెర్రిబాగులదానివి!'' అన్నది.

''ఏమిటి నువ్వనేది?'' అన్నది కైకేయి.

''రాముడు రాజైతే, ఆ కౌసల్య మందు నేనూ, నువ్వు దాసెలమే! బాగా ఆలోచించు, ఆలసించకు. కోపిగ హం లోకి వెళ్ళు! నీ రెండు వరాలు ఇప్పుడు కోరుకో! భరతుణ్ణి దేనికి కన్నామా రాముడి వెనక ఛత్రచామరాలు పట్టడానికేనా?'' అని మంథర చురకలు పెట్టినట్టు అన్నది.

తన రెండు వరాలు ఇప్పుడు కావాలని కైకేయి కోరింది, ''ఏవి కావాలో అవి తీసుకో!'' అన్నాడు దశరథుడు.


''పద్నాలుగేళ్ళు రాముడు వనవాసం చెయ్యాలి! భరతుడికి పట్టాభిషేకం కట్టాలి!'' అన్నది కైక.

ఆ మాటలు వింటూనే దశరథుడు జుట్టు పెక్కొంటూ అలాగే శయ్య మీద మూర్ఛ పడిపోయాడు.

రాముడికి పిలుపు వచ్చింది.

''పితృ వాక్య పరిపాలన తన కర్తవ్యం! దశరథుడు ఆడితప్పినవాడనిపించుకోకూడదు. రఘు వంశంలో అటువంటిది లేదు!'' అనుకున్నాడు రాముడు.

తండ్రి మాట నిలబెట్టడానికి రాముడు చెట్టు బెరడుతో తయారైన బట్టలు ధరించి



వనవాసం చెయ్యడానికి సిద్ధమయ్యాడు. లక్ష్మణు ఢు వు హాసిర్పం బు సిలు కొఢు తు న్నట్లు వచ్చాడు. కైకేయినీ, దశరథుడినీ నరికే స్తానని కత్తి ధూ శాఢు . రావు ఢు తవ్ము డిని శాంతపిరిచాఢు .

రావు డితో సెత, లక్ష్మణు ఢు బయు లు దేరాఠు .

అయోధ్యా పౌరులు దారికి అడ్డంగా పడు కున్నాఠు . రావు ఢు వారిని సివూ ధానపిరిచి గంగానదిని దాటి అరణ్య వూ ర్గం పిట్టి, భర ద్వాజా(శవు ం చేఠు కున్నాఢు .

వు (రిపాలు తలకు పిట్టించి, రావు లక్ష్మ ణు లు వు ను లకువు ల్లే జుట్లు వు శ్రీ వేసి కున్నాఠు .

దశరథు ఢు వూ ర్చను ండి తేఠు కొని, రాముడు వనవాసం వెళ్ళిన సంగతి తెలుసు కొని, "రావూ ! రావూ !" అంటూ నే (ప్రాణాలు విడిచాఢు .

అప్పుడు భరత శ(తు ఘ్నులు తాతగారి ఊళ్ళో ఉన్నాఠు . నంది(గావు ం ను ండి భరత శ(తు ఘ్నులు వచ్చాక, భరతు ఢు తం(డికి ఉత్తర(క్రియ లు జరిపాఢు .

భరతు ఢు తల్లి వు ఖం చూ డలేదు . శ(తు ఘ్నుఢు వు ంథర గూ నిపాయే లాగ తన్నా లను కున్నాఢు , కాని దాని జాడ కనిపించ లేదు .

భరతు ఢు రావు ణ్ణి తీసి కురాడానికి సిపిరివారంగా శ్వేతఛ(త్రాలు పిట్టించు కుని వెళ్ళాడు.

భరతు డితో రావు ఢు , "వు న తం(డి వూ ట నిలపిడంలో వు న ఇద్దరివంతూ ఉంది. నీవు నా తవ్ము డివి, నా వూ ట విను . పిట్టాభిషీక్తు డివై రాజ్యపాలన చెయ్యి!" అన్నాడు.

భరతు ఢు తల అడ్డంగా తిప్పి, "నేను రాజ్యపాలన వూ (తం చూ సి కుంటాను . నీ పాదు కల్ని సింహాసినం వీ ద ఉంచు తాను !" అని చెప్పి రాముడి పావుకోళ్ళను తలపై పెట్టు కొని తీసుకెళ్ళాడు.

రావు ఢ సెతాలక్ష్మణ సిప్రే తంగా అరణ్యం లోలోపలికి చొచ్చుకువెళ్ళాడు.

ఖరు ఢు , దూ షిణు ఢు అనేవాళ్ళ దండ కారణ్యంలో రావణు డి (పితినిధు లు , వాళ్ళ వింధ్యపిర్వతాలకు దిగ వను న్న భూ వి అంతా ఆ(కవి ంచాఠు . వాళ్ళ రా సి గు ంపిఐతో తిరు గు తూ , అరణ్యంలో (పివేశిస్తున్న నరు లను చూ శాఠు .

ఆకలిగొన్న (క్రూర వు గాల్లాగ సెతా రావు లక్ష్మణు ల్ని చంపిడానికి, పేద్ద పేద్ద బండ



కత్తులూ , శూలాలతో చుట్టు ముట్టారు రా˜ప్పులు .

రామ లక్ష్మణులు ధనుర్బాణాలు తీసీ రా˜సిమ్మూకలను చెల్లాచెదరు గా చేశారు . రాముడు ఖరదూషిణుల్ని చంపాడు . రా˜ప్పులు చాలామంది చచ్చారు . మిగతా శేషపు లైన వారు పారిపోయారు .

నివాసి యోగ్యమైన ప్రదేశంకోసం వెదుకుతూ వెళ్తూండగా, తాటిచెట్టును మించిన ప్రమాణంలో భయంకరాకారుడైన విరాధుడు సెతను అరచేత్తో ఎత్తి భుజాన పేట్టుకొని పారిపోతూ ఉంటే, రాముడు ఒక మహాస్త్రాన్ని వేసీ రా˜ప్పుణ్ణి చంపాడు . మిగిలిపోయిన రా˜ప్పులు శూర్పణఖతో ఖరదూషిణుల చావుకబురు చెప్పారు. శూర్పణఖ రావణాసురుడి చెల్లెలు. ఖరుడు , దూషిణుడు శూర్పణఖ సొంత తమ్ముళ్ళు.

దండకారణ్యాల్లో ఉగ్రరూపులు రా˜ప్పులందరికీ శూర్పణఖ నాయకురాలు , రామ లక్ష్మణుల్ని చీల్చి చెండాడాలని బయలుదేరింది.

ఊడలే పూ న్నలైన ఐదు మర్రిచెట్లతో నిండిన పంచవటికి రాముడు , సెతా లక్ష్మణులతో చేరాడు . పక్కనే గోదావరి ప్రవహిస్తున్నది.

పర్ణశాలను నిర్మించుకొని, రాముడు సెతతో వనవిహారం చేస్తూ వనవాసం గడుపుతున్నాడు . లక్ష్మణుడు అన్నను , వదినను సేవిస్తూ, పర్ణశాలను దివారాత్రాలు కాపలా కాస్తున్నాడు .

శూర్పణఖ అట్టహాసంగా విరుచుకపడింది. రాముణ్ణి చూసీ తన్ను వరించమంది, వేడింది, బెదిరించింది. సెతను చంపడానికి ఉరికింది. లక్ష్మణుడు శూర్పణఖను చంపకుండా ముక్కు, చెవులు కోసి తరిమాడు.

శూర్పణఖ లంకకు వెళ్ళి రావణాసురుడితో తనకు జరిగిన పరాభవాన్ని మొరపేట్టుకొంది. సీత అందాన్ని వర్ణించి రెచ్చగొట్టింది. రావణుడు ప్రతీకారంగా సీతను చెరగొని తేవడానికి మారీచుణ్ణి బంగారు లేడిగా పంపాడు .

సెత ఆ మాయ లేడిని చూసీ ముచ్చట పడింది. రాముడు వెళ్ళి పట్టుకోవాలని బాణంవేశాడు. బాణం తగిలి మాయలేడి మారీచుడై, ''హా, సెతా! హా, లక్ష్మణా!'' అని రాముడు చేసినట్టు ఆర్తనాదం పేద్ద పేట్టున చేసీ మరీ చచ్చాడు .

అది రా˜సిమాయ, రాముడికెటువంటి హానీ జరగదని లక్ష్మణుడు ఎంత చెప్పినా సెత వినలేదు . నిష్ఠూరోక్తులు పలికింది. లక్ష్మణుడు పర్ణశాల ముందు మూడు గీతలు గీచి వెళ్ళాడు.

సెత ఒంటరిగా ఉంది. రావణు ఢు వ ద్ధ తాపిసీ వేషింతో భి ూకు వచ్చాఢు . సెత భి ూ వెయ్యడానికి మూడు గీతలూ దాటింది. రావ ణు ఢ్రు నిజర్రూ పితో సెతను ఎత్తుకుపొయ్యా ఢ్రు .

రావు లక్ష్మణు లు సెతను వెదుకుతూ వెళ్ళారు. రాముడు సామాన్య పామర మానవు డిలాగే విలపించాఢు .

వారలా వెళ్ళగా వెళ్ళగా, రెక్కలు తెగి పడి ఉన్న జటాయ్యు పి ి, ''సెతను విడిపించ డానికి పోరాడాను, నా రెక్కలు నరికి రావణుడు ద ిణ దిశగా సెతను ఎత్తుకుపొయ్యా ఢు ,'' అని చెప్పి ప్రాణాలు విడిచింది.

దశరథుడి ఆప్తమిత్రుడైన జటాయువును దహనసంస్కారం చేసీ, రావు లక్ష్మణు లు వెళ్తుండగా, కబంధుడు వన్యమృగాల్తో బాటు వారిని దగ్గరకు లాక్కున్నాఢు .

కబంధుడు విచిత్రమైనవాడు. పర్వత వు ంతటి కఢు పిూదానికేకోరలతో ఆమరించు కొని ఉన్న పేద్ద నోర్ర , ఒక నిప్పు లాంటి కన్ను, యొాజనాల పొడవునా చాచుకునే చేతులు ఉన్నాల్లు . తల అంటూ వేరే లేఢు , కాళ్ళ్ళ గాని వు రే అంగాల్ఢు గాని లేమా

రావు లక్ష్మణు లు కత్తులు తీసీ కుంఢు డి చేతులు నరికారు. కబంధుడు శాపగ్రస్తుడైన గంధర్వడు. శాపవిమోచనం పొంది ఆ గంధ ర్వఢు , గంధర్వలోకానికి పోతూ, ''నీకు వు ను వు ంఢు వానరులతో మైత్రికుదురు తుంది, ప్రయోజనకారి అమఢు ంది,'' అని రాముడికి చెప్పాడు.

బు ష్యవూ క పిర్వతం వీ ద వానర వీరు లతో ఉంటు న్న సు గ్రీవుఢు రావు డి వద్దకు హిను వు ంతు ణ్ణి పింపాఢు .



ముక్కోటి దేవతలు వానరులయ్యారు. హనుమంతుడు శివుడి అంశన పుట్టినవాడు. అంజనాదేవి, వాయుదేవుడి అనుగ్రహంతో హనుమంతుణ్ణి కన్నది. ఆంజనేయుడు, వాయుపుత్రుడు, మారుతి అని పిలువబడ్డాడు.

పసితనంలో ఆంజనేయుడు ఉదయ సూర్య బింబాన్ని పండని ఎగిరి కబళించబోగా, ఇంద్రుడు వజ్రాయుధంతో కొట్టాడు. మారుతి మూర్ఛిల్లాడు. వాయుదేవుడికి కోపం వచ్చి స్తంభించాడు. అప్పుడు దేవతలు హనుమంతుణ్ణి చిరంజీవిగా దీవించి, అనేక వరాలు ఇచ్చారు.

బ్రహ్మ ఆంజనేయుడి చెవులకు విచిత్ర ప్రభావంగల కుండలాలు తగిలించి, అవి ఎవరికి కనపడి మెచ్చుకుంటే అతడే విష్ణువుగా గుర్తించి, ఆరాధ్యదైవంగా భావించమని హనుమకు చెప్పాడు.

హనుమంతుడు సుగ్రీవుడి పంపిన రామలక్ష్మణుల దగ్గరికి బ్రహ్మచారి రూపంతో వెళ్ళాడు. రాముడు అతడిని చూసి లక్ష్మణుడితో, ''సుందరుడైన ఇతని కర్ణకుండలాలు ఎంత ముచ్చటగా ఉన్నాయో, చూడు!'' అంటూ మెచ్చుకున్నాడు.

అప్పుడు హనుమంతుడు, రాముడు విష్ణువు అవతారమని గుర్తించి, బంటు అయ్యాడు. రాముడి చేత సుందరుడు అని పించుకొన్న హనుమంతుడు, 'సుందరుడు' అనే పేరు పొందాడు.

హనుమంతుడి మూలంగా రాముడు, సుగ్రీవుడు అగ్నిసాక్షిగా మిత్రులయ్యారు.


సుగ్రీవుడి అన్న వాలి, కిష్కింధకు రాజు. తమ్ముడిని ద్రోహిగా అపోహపడి చంపబోగా సుగ్రీవుడు తప్పించుకుని పారి ఋష్యమూక పర్వతం మీద తలదాచుకున్నాడు. వాలి తమ్ముడిభార్యను నిర్బంధంలో ఉంచాడు.

ఆపదలో ఉన్న మిత్రుణ్ణి కాపాడడం తన ధర్మంగా రాముడు ఎంచి, వాలిని సంహరించి సుగ్రీవుణ్ణి కిష్కింధా నగరానికి రాజును చేయడానికి మాట ఇచ్చాడు. వాలి ఎదురుగా నిలిచినవాడి బలం వాలిని చేరేలా వరం ఉంది. ఆ కారణంగా వాలి సుగ్రీవులు పోరాడుతుండగా చెట్ల చాటునుండి రాముడు బాణం కొట్టి వాలిని కడతేర్చాడు.



నిజమైన కల!

బాగ్దాదులో అబ్దుల్లా అనే ఒక నిరుపేదవాడు ఉండేవాడు. ఎంత ప్రయత్నించినా చేయడానికి పని దొరికేది కాదు. అందువల్ల తన కుటుంబానికి చాలినంత తిండీ, బట్టా సమకూర్చలేక సతమతమయ్యేవాడు. భార్యాపిల్లలు ఒక్కొక్కసారి పస్తులతోనే నిద్రపోవలసి వచ్చేది. కుటుంబం పట్ల బాధ్యతను నెరవేర్చలేకపోయినందుకు భార్య భర్తను పొద్దస్తమానం దెప్పి పొడుస్తూండేది.




"నువ్వు చేతగానివాడివి. అసలు నీకు కుటుంబం పట్ల అక్కర అంటూ ఉంటే కదా ఏదైనా పనీ పాటూ చూసుకోవడానికి? ఈ జన్మకు నిన్ను దేవుడు క్షమించడు," అంటూ నోటికి వచ్చినంత మాట్లాడేది భార్య. ఈ పూట కూడా పని దొరకలేదు; భార్యాపిల్లలు గతేంకాను అన్న విచారంతో ఇల్లు చేరే అబ్దుల్లా, భార్య మాటలకు - దుర్మార్గమైన ఏనుగు కాలికింద చిక్కుకుని నలిగిపోయే పురుగులా విలవిలలాడిపోయేవాడు!

ఆకలి బాధలూ, భార్య పెట్టే చీవాట్లూ చాలవన్నట్టు, రాత్రుల్లో కన్ను మూస్తే చాలు; అబ్దుల్లా మరో వింత బాధకు గురయ్యేవాడు. అది ఒక భయంకరమైన కల. ఒక్క రాత్రీ తప్పేదికాదు. వచ్చిన కలే మళ్ళీ వచ్చేది. దారీ తెన్నూ తెలియని ఎడారిగుండా ఒంటరిగా అతడు నడుస్తున్నట్టూ, అలిసిపోయి ఇక నడవలేక ఆగి, కాస్సేపు చతికిలపడదామనుకున్నప్పుడు, "ఆగొద్దు! నడు! కహిరాకు చేరుకో! అక్కడే నీ అదృష్టం ఎదురు చూస్తున్నది!" అంటూ భీకర కంఠస్వరం వినిపించేది. అబ్దుల్లా భయంతో వణుకుతూ నిద్ర లేచేవాడు.

కలలోని కంఠస్వరం సూచించేలా కహిరాకు వెళదామా అని అబ్దుల్లా అప్పుడప్పుడు అనుకునేవాడు. భార్య సలహా అడిగేవాడు.

"ఏమిటీ? నువ్వు కహిరాకు వెళతావా? మమ్మల్ని ఇక్కడ వదిలి నువ్వు మాత్రం, తప్పించుకుని పారిపోవాలనుకుంటున్నావా? అదేం కుదరదు," అని మండిపడేది భార్య.



ఒక్కొక్కసారి అబ్దుల్లా బాగ్దాద్ పొలిమేరలో ఉన్న ఒక బావిగట్టున కూర్చునేవాడు. నగరం కేసి వెళ్ళే వాహనాలు నీళ్ళ కోసం అక్కడ ఆగేవి. వాహనాలతో వచ్చే వర్తకులకు చిల్లర మల్లర పనులు చేసి, వాళ్ళిచ్చే దినార్లు పుచ్చుకునేవాడు.

అలా ఒకనాడు అబ్దుల్లా బావిగట్టున కూర్చుని రాత్రుల్లో తనను వేధించే భయంకరమైన కలను గురించి ఆలోచిస్తూండగా ఒక వర్తకుల బిడారు అటు కేసి వచ్చింది. అబ్దుల్లా లేచి వచ్చిన వర్తకులకు నీళ్ళుతోడి ఇవ్వడం, ఒంటెలకు మేత వేయడం ప్రారంభించాడు. బావి నుంచి నీళ్ళు తోడుతుండగా ఇద్దరు వర్తకుల సంభాషణ అతని చెవిని పడ్డాయి.

''మరో రెండు రోజుల్లో మనం కహెరాను తప్పక చేరుకోవాలి,'' అన్నాడు ఒక వర్తకుడు.

''అవును. నేనూ అలాగే అనుకుంటున్నాను,'' అన్నాడు రెండవ వర్తకుడు.

కహెరా! ఆహా తన కలల నగరం! ఆ మాట వినగానే అబ్దుల్లా పొంగిపోయాడు. వారి మాటలను చెవులురిక్కించి మరీ విన్నాడు. తనూ వాళ్ళవెంట వెళితే బావుంటుంది కదా అని వాళ్ళతో ఆ మాట అన్నాడు. వాణ్ణి వెంటబెట్టుకు వెళ్ళడానికి వాళ్ళు అంగీకరించారు. వర్తకుల బిడారుతో తను వెళుతూండడం తన గయ్యాళి భార్య కంట పడకూడదన్న జాగ్రత్తకొద్దీ తలపాగాను ముఖానికి అడ్డం పెట్టుకుని వారి వెంట బయలుదేరాడు.

వర్తకుల బిడారు బాగ్దాదు నుంచి కహెరాకు బయలుదేరింది. కాలుతూన్న ఎడారి మార్గం గుండా అతి ప్రయాసతో అబ్దుల్లా ప్రయాణం కొనసాగించాడు. ఆఖరికి బిడారు కహెరాను సమీపించింది. నగర ద్వారాన్ని చేరగానే వాహనాలను అక్కడే వదిలి వర్తకులు తమ తమ పనుల మీద నగరంలో దిక్కు కొకరు వెళ్ళిపోయారు. అబ్దుల్లా అప్పటికే ప్రయాణ బడలికతో ఉన్నాడు. దానికి తోడు విపరీతమైన ఆకలి. నిస్సత్తువతో మూలుగుతూ దారికి పక్కన ఉన్న ఒక ఖర్జూరపు చెట్టు కింద చతికిలబడి, కొంతసేపటికి అలాగే నిద్రపోయాడు.

అతడు కళ్ళు తెరిచే సరికి పొద్దు గుంకి చీకటి అలుముకుంటున్నది. ఉన్నట్టుండి ఎవరో తనను పట్టి కుదపడంతో ఉలిక్కిపడి తలెత్తి చూశాడు. ఇద్దరు భటులు కనిపించారు.

''కొత్తబిచ్చగాడివా? ఎక్కడి నుంచి వచ్చావు?'' అని ఒక భటుడు గద్దించాడు.

తను బిచ్చగాణ్ణి కాదని వివరించడానికి అబ్దుల్లా ప్రయత్నించాడు కాని, భటులు వినిపించుకోలేదు. ఏడుస్తూ, విలవిలా తన్నుకుంటూన్న అబ్దుల్లాను, బరబరా లాక్కుపోయి చెరసాలలో బంధించారు.

అ రాత్రి, చాలా సింవత్సరాల తరవాత, అబ్దుల్లాకు మొట్టమొదటిసారిగా ఆ వింత కల రాలేదు. వురునాడు తెల్లవారగానే అతన్ని న్యాయాధికారి వుుందు హాజరు పిరిచారు.

''ఇంకొక బిచ్చగాడు! పైగా కొత్తవాడు!'' అంటూ ఆగ్రహిం చెందిన న్యాయాధికారి, ''కహెరాలో బిచ్చమెత్తడం నేరం అని నీకు తెలియు దా?'' అని అడిగాడు.

''ప్రభు మన్నించాలి. నేను బిచ్చగాణ్ణి కాను. బాగ్దాద్ నుంచి అదృష్టాన్ని వెతుక్కుంటూ వచ్చాను,'' అన్నాడు అబ్దుల్లా కన్నీళ్ళతో. ''అదృష్టాన్ని వెతుక్కుంటూ చాలావుంది వస్తుంటారు. తీరావచ్చాక బికార్లైపోతూ వుంటారు. అయినా, నువ్వు అదృష్టాన్ని బాగ్దాదులోనే వెతుక్కోకుండా ఇంత దూరం ఎందుకు వచ్చావు?'' అని అడిగాడు న్యాయాధికారి.

అప్పటికే బాగా అలిసిపోయిన, అబ్దుల్లా తనకు రోజూ వచ్చిన వింత కలను గురించి న్యాయాధికారికి వివరించి, ''ఆ వింత కల కారణంగానే ఇక్కడికి వచ్చాను ప్రభూ,'' అన్నాడు.

న్యాయాధికారి ఫక్కున నవ్వి, ''కల కారణంగా ఇంత దూరం వచ్చావా? నిజంగా నువ్వు మూర్ఖుడివే! బాగ్దాద్ నుంచి కహెరాకు రావాలంటే ఎంత కష్టమైన ప్రయాణం చేయాలి? మార్గమధ్యంలో నీ ప్రాణాలు పోకుండా ఉండడం కూడా ఆశ్చర్యంగా వుంది. ఇక నీ కలను గురించి మరిచిపో. వచ్చిన దారినే బాగ్దాద్‌కు తిరిగివెళ్ళి, నీకు తగ్గ బతుకుతెరువు చూసుకో,'' అన్నాడు.

అ తరవాత అయన తన పిట్టుసించీ వుంచి కొన్ని దినార్లు తీసి అబ్దుల్లాకేసి విసురుతూ, ''ఇలాంటి పొరబాటు మరెప్పుడూ చేయకు. కలలను నవ్మవద్దు. కలలెప్పుడూ నిజంకావు. నీ కల లాంటిదే నాకూ ప్రతి రాత్రీ వస్తుంది, నీకు తెలుసా? అంత మాత్రాన దానిని నమ్మి బయులుదేరడానికి నేనేం మూర్ఖుడిననుకున్నావా? ఆ కలనే గనక నమ్మితే, నేను ఈ గొప్ప పిదవిని వదిలి ఎప్పుడో బాగ్దాద్ చేరుకుని ఉండేవాణ్ణి!'' అన్నాడు నవ్వుతూ.

అబ్దుల్లా న్యాయాధికారి కేసి వింతగా చూశాడు. ఏమిటీ? ఈయన గారికీ అదృష్టం గురించి వింతకలా? ''మీ కలలో మీకు ఏం కనిపిస్తుంది, ప్రభూ,'' అని అడిగాడు మనసులోని ఉత్సాహం వెలుపలికి కనబడనీయకుండా.

''నీకు లాగే ప్రతి రాత్రీ కలలో ఒక వింత కంఠస్వరం 'బాగ్దాద్ నగరానికి తూర్పు దిశలో ఉన్న శిథిల భవనానికి వెళ్ళు. భవన ప్రాంగణంలోని పాత బావి పక్కన ఒక బండరాయి కనిపిస్తుంది. దాన్ని పక్కకు తోసి, కింద తవ్వి




చూడు; బాగా లోతుగా తవ్వు, నిధి లభిస్తుంది!, అంటుంది,'' అన్నాడు న్యాయాధికారి.

అబ్దుల్లా ఆశ్చర్యపోయాడు. న్యాయాధికారికి కృతజ్ఞతలు చెప్పుకుని బాగ్దాదుకు తిరుగు ప్రయాణమయ్యాడు.

ఇప్పుడతనికి తోడుగా వర్తక బిడారుగానీ, వాహనాలుగానీ లేవు. అయినా అతడు లెక్క చేయలేదు. మండే ఎండ అతన్ని ఆపలేకపోయింది. రాత్రి కాగానే వణికించే చలి అతన్ని జడిపించలేకపోయింది. అక్కడక్కడ చల్లని గాలులతో, దాహం తీర్చిన ఒయాసిస్సులు అతని ప్రయాణవేగాన్ని తగ్గించలేకపోయాయి.

ఆఖరికి అతడు బాగ్దాదు చేరి నగరం తూర్పు పొలిమేరకు వెళ్ళాడు. న్యాయాధికారి చెప్పినట్టే అక్కడొక శిథిలభవనం కనిపించింది. చెత్తా చెదారంతో నిండిన దాని ప్రాంగణంలో ప్రవేశించి పాత బావిని కనుగొన్నాడు. కొంతసేపు వెతికాక పెద్ద బండ కనిపించింది. ప్రయత్నించి దానిని పక్కకు తోశాడు. దాపులనే పడివున్న ఒక దృఢమైన కర్రను తీసుకుని బండవున్న చోట తవ్వసాగాడు.

కొంత లోతుకు తవ్వాక ఏదో గట్టిగా తగిలింది. మట్టిని తొలగించి దానిని జాగ్రత్తగా బయటకు తీశాడు. అదొక మేక తోలు సంచీ. నిండుగా, బరువుగా ఉంది. ఆనందోత్సాహాలతో దాన్ని, విప్పి చూశాడు. ఆహా! మణులు, మాణిక్యాలు; బంగారు, వెండి ఆభరణాలు! అతడి పంట పండింది. అదృష్టం సాక్షాత్కరించింది! అబ్దుల్లా సంచీని మళ్ళీ గట్టిగా బిగించి, చంకన పెట్టుకుని ఇంటికి బయలుదేరాడు. భార్య తలుపు తెరిచి అతన్ని వింతగా చూసింది. మరుక్షణమే కోపంతో ముఖం చిట్లించి, ''ఏమిటీ, తిరిగి వచ్చావా? ఇన్నాళ్ళు ఎక్కడికి పారిపోయావో? కైరోలో నీ సంపదలు దొరికాయా?'' అన్నది హేళనగా.



''దొరికాయి!'' అన్నాడు అబ్దుల్లా మెరుస్తున్న కళ్ళతో. భార్య మాటలు ఇప్పుడతనికి ఏమాత్రం బాధ కలిగించలేదు. తోలు సంచీ విప్పాడు. మణులు, మాణిక్యాలు ధగధగా మెరవసాగాయి.

ఆమె ఒక్క క్షణం దిగ్భ్రాంతి చెందింది. నోటి నుంచి ఒక్క మాట కూడా రాలేదు. ఏం చెప్పడానికీ తోచలేదు. అప్పుడే కాదు; ఆ తరవాత జీవితాంతం ఆమె నోరు తెరవలేని మూగదిగానే ఉండిపోయింది.

అబ్దుల్లా కుటుంబంతో కలిసి సుఖసంతోషాలతో ప్రశాంత జీవనం సాగించాడు!

చందమామ





పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి



ఈ కింది కథను చదవండి:

వృద్ధుడైన జగన్నాథం మహమ్మారి కారణంగా కొడుకునూ, కోడలినీ కోల్పోయాడు. ఇద్దరు మనవళ్ళను పెంచి పెద్ద చేసే బాధ్యత ఆయన మీద పడింది. ఆయన వాళ్ళను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని కాంక్షించాడు. అందుకోసం ఆయన తన స్నేహితుడు జగన్మోహన సలహాను అడిగాడు. ఆయన, "నేను, మొదట ఆ ఇద్దరితో మాట్లాడి ఏం చేయాలో చెబుతాను," అన్నాడు. ఆ తరవాత ఇద్దరు కుర్రాళ్ళనూ పిలిచి, "మిమ్మల్ని నేనొక ప్రశ్న అడుగుతాను. బాగా ఆలోచించి సమాధానం చెబుతారా?" అని అడిగాడు. పిల్లలు, "అలాగే," అన్నారు. "దేవుడు మీ ఎదుట ప్రత్యక్షమై, 'మీ జీవితం సుఖంగా సాగడానికి ఏదైనా వరం కోరుకోండి,' అన్నాడనుకుందాం. మీరు దేవుడితో ఏం చెబుతారు?" అని అడిగాడు జగన్మోహన.

అన్నదమ్ములిద్దరూ సమాధానాలిచ్చారు. జగన్మోహన స్నేహితుడికేసి తిరిగి, "వాళ్ళు చెప్పింది విన్నావు కదా? తగిన సమయంలో నీ ఇల్లూ, పొలమూ పెద్దవాడికి ఇవ్వు. చిన్న మనవణ్ణి గురించి నీకు ఎలాంటి విచారమూ వద్దు, వాడు ఎలాగైనా, ఎక్కడున్నా బతగ్గలడు," అన్నాడు.

కథను పూర్తి చేసేముందు ఈ ప్రశ్నలను గుర్తుంచుకోండి:

- మనవళ్ళు ఇచ్చిన సమాధానాలు ఎలాంటివని మీరు భావిస్తున్నారు?
- జగన్నాథానికి జగన్మోహన ఇచ్చిన సలహాకు ఆధారం ఏమిటి?

100-150 మాటలతో కథకు ముగింపు రాసి, చక్కని పేరు పెట్టి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: డిసెంబర్ 31, 2004

పేరు ______________________ వయసు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ____________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

____________________________________ పిన్‌కోడ్ ____________

తల్లి/తండ్రి సంతకం విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్

82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097



వాత్సల్యం

ఒక గ్రామంలో ఒక రైతు ఉండేవాడు. అతని కొడుకు మోహనుడు వట్టి సోమరిపోతుగానూ, నిష్ప్రయోజకుడుగానూ తయారై, తండ్రికి ఏవిధంగానూ సాయపడక పోయాడు. తండ్రి ఆ కొడుకును గురించి ఎంతో బాధపడి, వాణ్ణి ప్రయోజకుణ్ణి చెయ్యాలన్న పట్టుదలకొద్దీ, నయానా భయానా ఎంతో ప్రయత్నించి చూశాడు. కాని అందువల్ల కొంచెం కూడా ప్రయోజనం లేకపోయింది. బంధుమిత్రులతో చెప్పుకున్నాడు. వాళ్ళ ద్వారా కొడుక్కు మంచి మాటలు చెప్పి చూశాడు. వారి హితబోధలు కూడా మోహనుడి ప్రవర్తనలో ఎలాంటి మార్పూ తీసుకురాలేకపోయాయి.

మోహనుడు యుక్తవయస్కుడయ్యాడు. వాడికి కుటుంబభారం మీదపడ్డాక బాధ్యతలు తెలిసి వస్తాయనుకుని ఒక చక్కని అమ్మాయిని చూసి తండ్రి వాడికి పెళ్ళి చేశాడు. పెళ్ళికాగానే మోహనుడు తండ్రి వద్దకు వచ్చి, ''నాన్నా, నా ఆస్తి నాకు పంచు. నా దారిన నేను బతుకుతాను. ఇన్నాళ్ళు ఉన్నది చాలు. నేనిక ఈ ఇంట ఒక్క క్షణం ఉండను,'' అన్నాడు.

తండ్రి ఆశ్చర్యపడి, ''నీకిప్పుడు వచ్చిన ఇబ్బంది ఏమిటిరా, అబ్బాయ్? అయినా నిన్ను వేరుపడమని ఎవరన్నారు? చాతనయినదేదో సంపాదించుకుని నా ఎదటనే ఉంటే, నేనూ సంతోషిస్తానుగా?'' అన్నాడు.

''నామీద ప్రేమ ఉన్నట్టు నటనకూడా దేనికి? నేనంటే మొదటి నుంచీ నీకు ద్వేషమే. ప్రేమ ఏ కోశానా లేదు. ఇంత కాలమూ నన్ను తిట్టి, కొట్టి, రాచి రంపాన పెట్టావు. ఇప్పుడేమో, నేను ఎటైనా పోయి స్వతంత్రంగా బతుకుతానంటే అభ్యంతరం చెబుతున్నావు. నేను ఇప్పటికైనా వేరు పోయి సుఖపడటం నీకు ఇష్టంలేదు,'' అన్నాడు మోహనుడు నిష్ఠూరంగా.

''అలా ఎప్పటికీ అనుకోకు నాయనా. నేను ఎప్పుడైనా, ఏదైనా చెప్పివుంటే, అది నీమేలుకోరే చెప్పివుంటాను. ఎక్కడ ఉన్నా

నువ్వు సుఖంగా ఉండటమే నాకు కావలసింది,'' అని తండ్రి కొడుకు వాటా పంచి ఇచ్చాడు.

మోహనుడు మరొక గ్రామం వెళ్ళిపోయి, అక్కడ కాపురం పెట్టి, కూలీనాలీ చేసుకుంటూ కిందా మీదా పడుతూ ఎలాగో సంసారం ఈదసాగాడు.


సంవత్సరం తిరిగేసరికల్లా మోహనుడికి ఒక కొడుకు పుట్టాడు. మోహనుడు వాడినెంతో గారాబంగా పెంచసాగాడు. అయితే మోహనుడిలాగే వాడు కూడా కొన్నాళ్ళకు పనికి మొండీ, తిండికి మెండూగా తయారయ్యాడు. వాడి బుద్ధులూ, వాలకమూ చూస్తున్నకొద్దీ మోహనుడికి ఒళ్ళు మండిపోయేది.

ఒకరోజు కోపం పట్టలేక మోహనుడు తన కొడుకును బాగా కొట్టాడు.

వాడు బాధతో ఇల్లు వదిలి దగ్గరలోనే ఉన్న తాతగారి ఊరు పోయి, తాతతో జరిగినది చెప్పాడు.

తాత వాణ్ణి తన గ్రామంలోనే ఉన్న మరొకరి ఇంటికి తీసుకుపోయి, ఆ ఇంటి యజమానితో మాట్లాడి, నాలుగు రోజులపాటు వాడు అక్కడే రహస్యంగా ఉండేటట్టు ఏర్పాటు చేశాడు.

తన చేత తన్నులు తిని కొడుకు మాయమయ్యేసరికి మోహనుడు గాభరాపడ్డాడు. ఎంత వెతికినా వాడి జాడ తెలియలేదు. మోహనుడు వాణ్ణి వెతుక్కుంటూ తన తండ్రి దగ్గిరికి వచ్చి, "నాన్నా, మా వాడేమన్నా ఇటు కేసి వచ్చాడా? వాడు బొత్తిగా కూర్చున్నచోటి నుంచి కదలడు, ఎంత చిన్నపని చెప్పినా చెయ్యడు. మొన్న ప్రాణం విసిగి నాలుగు తగిలించాను. ఆ తరువాత వాడు ఎటు వెళ్ళాడో



వు రి, ఇంటికి తిరిగి రాలేదు ,'' అన్నాడు విచారంగా.

''పోతే పోయూ డు లేరా, సొవు రి వెధవ. దమ్మిడీకి కొరగాని అప్రయోజకుడు ఉండి వూ త్రం నిన్ను ఉద్ధరిస్తాడా? అలాంటి వాణ్ణి గు రించి నువ్వేవీు విచారించకు,'' అన్నాడు మోహన్ను డితో తండ్రి.

మోహన్ను డు ఇంకేవీు అనక విచారంగా ఇంటికి తిరిగి వెళ్ళాడు.

తన భర్త కొడు కుజాడ తెలు సు కోకుండాసే తిరిగి వచ్చేసరికి మోహన్ను డి భార్య, ''వాణ్ణి కొట్టి ఏం ప్రయోజనం? వాడి బుద్ధి ఏమన్నా వూ ర్చగలిగారా? చిన్న మెధవ. ఎక్కడు న్నాడో ఏమో, ఏమైపోయాడో,'' అంటూ బామ్ము వు న్నది.

మోహనుడు మళ్ళీ కొడుకును వెతు క్కుంటూ బయు లు దేరాడు . ఆ ఊళ్ళోనే కాకుండా ఇరు గు పొరు గు గ్రావూ లలో ఎరిగి వున్న వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి అడిగాడు. ఎదురు పిడ్డ వాళ్ళందరినీ తన కొడు కును గు రించి ఆరాతీశాడు. అయినా ప్రయోజనం లేక పోల్లు ంది. తీరని విచారంతో ఇంటికి తిరిగి వచ్చాడు .

ఉన్న ఒక్క కొడు కునూ చేజేతు లా పోగొ ట్టుకున్నాననే దిగు లు తో మోహన్ను డు వు ంచం పట్టాడు. ఈ సంగతి తెలిసి మోహన్ను డి తండ్రి తన మనవణ్ణి వెంటబెట్టుకుని మోహన్ను డి ఇంటికి బయలుదేరి వచ్చాడు. మోహన్ను డు కొడు కును చూ డగానే కౌగలించు కుని, బామ్ము వు ని ఏడ్చాడు .

వూ హిన్ను ణ్ణి తండ్రి ఓదార్చుతూ, ''పీత వాత్సల్యం అట్లాగే మూటు ందిరా, నాయు నా! వాడు అప్రయోజకుడవుతున్నాడన్న బాధ కొద్దీ కొట్టావుగాని, వాడి వీు ద గ్రావు లేక కొట్టావా? నాలు గు రోజులు వాడు ఎదట లేకుండా పోయ్యేసరికి ఎలా డీలాపిడి పోయూ వో చూ డు! నేనూ అంతే. నువ్వూ బాగు పడవేమోనన్న బాధతోనే నిన్ను తిట్టాను, కొట్టాను . నీ వీు దగ్రావు లేక కాదు . ఎంత చెప్పినా వినకుండా నువ్వు వేరుపడి పోయిన నాడు నే నెంత క్షోభపడ్డానో ఇప్పుడు తెలిసి వచ్చిందా?'' అన్నాడు .

ఆ తరవాత మోహన్ను డు తన తప్పు తెలు సు కుని, అప్పటికప్పుడే భార్యాబిడ్డలతో తన ఊరికి తిరిగివచ్చి తండ్రికి సహాయు పడు తూ సు ఖంగా జీవించాడు .



18

ఆర్య

అజ్ఞాత యువరాజు విచిత్ర సాహస గాథ

వీరసింహుడు తిరుగుబాటుదారుల స్థావరాలను కనుగొనడానికి వేట నెపంతో, అడవికి వెళ్ళి అల్లకల్లోలం సృష్టించాడు. ఇది తగదని జయానంద ముని అతన్ని హెచ్చరించాడు. అడవి మృగాలు తిరగబడడంతో వీరసింహుడు వాటినుంచి తప్పించుకుని రాజధాని చేరుకున్నాడు. జయానంద ముని సామంతరాజు, సుఖదేవుణ్ణి చూడడానికి జయనగర్‌కు వచ్చాడు.

చిత్రాలు: గాంధి అయ్య













సామంతరాజు దుస్తులు మార్చుకుని వెలుపలికి వచ్చాడు.



శిథిలాల మధ్య కూరుకు పోయిన విగ్రహం స్త్రీరూపంలో ఉంది.



సుఖదేవుడు దివ్యవిగ్రహాన్ని సమీపించి అమిత భక్తితో చేతులు జోడించాడు.







మహాదేవుడూ, మరొక శిష్యుడూ వెంటరాగా జయానందముని అక్కడికి వచ్చాడు.



జయానందముని దూరం నుంచి విగ్రహంకేసి పరిశీలనగా చూశాడు.









గోవిందుడి వెంట ఆర్య రావడం వాళ్ళు చూశారు.




కొన్ని నెలల తరవాత యువరాజును చూస్తున్నాను.
అతడు చక్కని పాలకుడు కాగలడు.
మునివర్యా, నన్నిక్కడికి పిలిపించిన కారణం?
ఈ విగ్రహాన్ని చూశావా? ఎంతకూ పైకి రా నంటున్నది. నువ్వే దీనిని వెలుపలికి తీయాలి.
ఆర్య విగ్రహాన్ని సమీపించి నమస్కరించి, ఆ తరవాత రెండు చేతులతో దాన్ని పట్టుకుని కుదిపి పైకెత్తాడు.
విగ్రహం అలాగే ఆర్య చేతుల్లోకి వచ్చింది. భటులు పరమానందం చెందారు.
దేవదేవికీ జై!
కనకదుర్గమ్మకూ జై!
సుఖదేవుడు తన మీది అంగవస్త్రాన్ని చేతుల్లోకి తీసుకుని భక్తితో చేతులు సాచాడు.
ఆర్యా, విగ్రహాన్ని సుఖదేవుడికివ్వు. ఆయనదాన్ని జాగ్రత్తగా పరిరక్షించగలడు!


సుఖదేవా, గోవిందుడు నీతో వస్తాడు.
తవ్వకాలలో ఇంకేవయినా బయటపడ్డాయేమో చూసి వెళతాను.


మహాదేవా, తవ్వకాలను కొనసాగించు.
చిత్తం ప్రభూ. పూర్తికాగానే వచ్చి చెబుతాను.


జయానందమునీ, ఆర్యా ఆశ్రమానికి తిరిగి వెళ్ళారు.


శాంతిపురిలో...
అంటే, అడవుల్లోనూ తిరుగుబాటుదారులు లేరన్నమాట!
అవును. ప్రభూ, వాళ్ళందరూ రాజ్యం వదిలి పారిపోయారు. గూఢచారులు....


బంగారు విగ్రహం కనుగొనబడిందన్న వార్త తెచ్చారు.
ఏమిటీ! బంగారు విగ్రహమా?


అవును. అదొక దేవతా విగ్రహం!
దేవుడో, దేవతో- విగ్రహం బంగారం అయినప్పుడు మన అధీనంలోనే ఉండాలి!


ఆ విగ్రహం ఇప్పుడెక్కడున్నది?
జయనగర్ సామంతరాజు రక్షణలో ఉందని తెలిసింది!


సుఖదేవుడా? వెంటనే భటులను పంపి, విగ్రహాన్ని అప్పగించమని ఆజ్ఞాపించు.
ఇప్పుడే దూతను పంపుతున్నాను, ప్రభూ!
-(ఇంకావుంది)

జాతీయ రంగంలో ప్రధాన ఘట్టాలు :

150 సం.లు పూర్తిచేసుకున్న భారతీయ తపాలా శాఖ



నూటయాభై సం.లకు పూర్వం, భారతీయ తపాలాశాఖ స్వతంత్ర సంస్థగా గుర్తించబడి జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. 1854 తపాలా ఆఫీసు చట్టం ద్వారా ప్రభుత్వానికి ఉత్తరాలు పంపు గుత్తాధిపత్యం లభించింది.

మద్రాసు, సూరత, కలకత్తాలలో తమ సంస్థ కార్యాలయాలు గల ఆంగ్లేయుల ఈస్టు ఇండియా కంపెనీ 1688 వసం.లో ప్రప్రథమంగా బొంబాయిలో తపాలా కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ తరువాత మద్రాసు, కలకత్తాలలో ఏర్పాటు చేసింది. మూడు రాజధానీ పట్టణాలను రోడ్డు మార్గం ద్వారా కలుపుతూ, దానిని 'రిలే రన్నర్ల' ఉపయోగించుకునేలా చేసింది. మొట్టమొదటి పోస్ట్ మాస్టర్ జనరల కార్యాలయం 1774వ సం. కలకత్తాలో నెలకొల్పబడింది. ఈ మూడు తపాలా కార్యాలయాలూ ప్రైవేటు ఉత్తరాలకు ఫీజు వసూలు చేయడం మొదలెట్టాయి. 100 మైళ్ళకు రెండు అణాలు(ఇంచుమించు 13 పైసలు) ఫీజుగా నిర్ణయించింది. దీనిని ఉత్తరాలు పంపువార కాకుండా, అందుకునేవారు చెల్లించవలసి ఉండేది!

1837వ సం. వరకు మూడు ప్రెసిడెన్సీలూ తమ సొంత తపాలా సర్వీసులను నడిపాయి. 1837 పోస్టాఫీసు చట్టం ఈ మూడు సర్వీసులనూ ఒకటిగా సంఘటిత పరిచింది. 1850 నాటికి మూడు నగరాలకూ పోస్టుమాస్టర్స్ జనరల నియమితులయ్యారు. 1854లో నూతన పోస్టాఫీస్ చట్టం ద్వారా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సెంట్రల్ పోస్టల్ అథారిటీ పదవి సృష్టించబడింది.దూరాన్ని లెక్కలోకి తీసుకోకుండా ఒకే విధమైన పోస్టేజ్ విధానం అమలులోకి వచ్చింది. దీనిని అమలు చేయుడానికి వీలుగా ఇప్పటి పోస్టజ స్టాంపులకు ముందు 'పోస్టజ లేబిల్స' ముద్రించవలసిన అవసరం ఏర్పడింది. ఉత్తరాలు పంపువారే ఈ పోస్టేజీని చెల్లించాలి. 1854లో మనదేశంలో మొట్టమొదటి సారిగా అర్ధణా, ఒక అణా, రెండు అణాలు, నాలుగు అణాల స్టాంపులు విడుదల చేయబడ్డాయి.

1854లో మనదేశంలో 652 తపాలా కార్యాలయాలు మాత్రమే ఉండేవి. ఈనాడు ప్రపంచంలోనే మనదేశంలో అత్యధిక సంఖ్యలో అంటే, పట్టణాలలో 1,55,000 గ్రామాలలో 140,000 పోస్టాఫీసులు ఉన్నాయి. 1947లో స్వతంత్ర భారత దేశంలో 23,000 పోస్టాఫీసులు ఉండేవి. 2003లో తపాలా శాఖ 9,000,000,000 వ్యక్తిగత ఉత్తరాలనూ, వస్తువులనూ బట్వాడా చేసింది!

భారతదేశమే ప్రప్రథమంగా ఉత్తరాలను విమానం ద్వారా పంపింది. 1911 ఫిబ్రవరి 18వ తేదీ ఎం. పిక్వెట్ అనే ఒక ఫ్రెంచి జాతీయుడు దాదాపు 6,500 ఉత్తరాలు, పోస్ట్‌కార్డులు గల సంచీని అలహాబాదు నుంచి నైనీకి విమానంలో తీసుకువెళ్ళాడు.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

శీతల కథనం

ఎండలో పడి ఇంటికి రాగానే గ్లాసెడు చల్లటి నీళ్ళ గాని, శీతల పానీయం గాని తాగితే ప్రాణానికి ఎంతో హాయిగా ఉంటుంది. అవునా?

నీళ్ళకు కొన్ని ప్రత్యేకమైన గుణాలు ఉన్నాయి. సున్నా డిగ్రీ సెంటిగ్రేడ్‌లో నీళ్ళు కాస్త ఐసు ముక్కగా గడ్డకట్టుకు పోతాయి. అయితే, ఈ చల్లదనంలోనూ పారుతూ ఉన్న నీరయితే ఘనీభవించదు. ఎందుకంటే వేగంగా పారే నీటిలో ఎక్కువ గాలి ఉంటుంది. అది ఘనీభవస్థాయిని ఇంకా తగ్గిస్తుంది. దానికి తోడు ప్రవహిస్తున్న నీరు, ఘనీభవించే ఒకటి రెండు బిందువులను కూడా విడగొడుతుంది. పైగా జల ప్రవాహం ఒక విధమైన శక్తిని పుట్టించి, జలానికి ద్రవస్థితి కొనసాగేలా చేస్తుంది.

రెఫ్రిజిరేటర్‌లో పెట్టి ఉంచి నీళ్ళు కదలికలేక పోయినా చల్లబడతాయే తప్ప, గడ్డకట్టక పోవడం మీరు చూసే ఉంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే – ఫ్రిడ్జ్‌లోని ఉష్ణోగ్రత సున్నా డిగ్రీకి చేరుకోకుండా నియంత్రించబడుతుందన్న మాట. ఇదే నీటిని తీసి ఫ్రిడ్జ్‌లోని 'ఫ్రెజర్' భాగంలో పెడితే, లోపల ఉష్ణోగ్రత మరీ తక్కువగా ఉండడం వల్ల గడ్డకడుతుంది.



మన పరిసరాలు :

భూమి మీది అతిక్షార 'సముద్రం'



భూమి మీది అతిక్షార సముద్రం అంటే, ఎక్కువ ఉప్పు కలిగివున్న సముద్రం 'డెడ్ సీ'. ఇజ్రాయెల్, జోర్డాన సరిహద్దులో ఉన్న ఈ డెడ్ సీ నిజానికి ఒక బ్రహ్మాండమైన సరస్సు. మామూలు సముద్ర జలాల కన్నా ఈ 'సముద్ర' జలం పదింతలు ఉప్పగా ఉంది. ఈ జలాలలోని ఖనిజలవణాలు ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. అయినా 'డెడ్ సీ'లో అసలు జీవం లేకపోవడానికి కూడా ఇదే కారణం. దీని పైన ఆకాశంలో సైతం ఒక్క పిట్ట కూడా ఎగురుతూ కనిపించదు. దీనికి కూడా జలాల అతిక్షార గుణమే కారణం. ఉత్తర జోర్డాన నదీ జలాలతో ఈ సరస్సు నిండుతుంది.

భూమి మీద అతి దిగువ ప్రాంతంలో ఈ డెడ్‌సీ ఉంది. అంటే సముద్ర మట్టానికి 1,300 అడుగుల దిగువన ఉంది. జలాలలో 25 శాతం ఉప్పు ఉంటుంది. అందుకే, ఎలాంటి ప్రయత్నం లేకుండా ఎవరైనా సరే డెడ్‌సీ నీళ్ళ మీద తేలడానికి వీలవుతుంది.

ఆ ప్రాంతంలోని వేడి వాతావరణం కారణంగా సముద్ర జలాలు త్వరిత గతిలో ఆవిరవుతూ ఉంటాయి. జోర్డాన కొండలను కమ్ముకునే ఎడతెరపి లేని పొగమంచుకు ఇవి దోహదపడతాయి.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

కప్పులో ఆరోగ్యం

క్రీ.పూ. 2,737వ సం.లో చీనా చక్రవర్తి షెన నుంగ్ యథాలాపంగా ఒక పానీయాన్ని కనుగొన్నాడు. అది ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా చాలా ప్రాచుర్యం పొందిన పానీయాల్లో ద్వితీయ స్థానాన్ని అలంకరిస్తున్నది. ప్రాణాధారమైన నీళ్ళకు ప్రథమ స్థానం ఇవ్వక తప్పడం లేదు. అది కనుగొన్న నాటి నుంచి మానవశరీరం మీద, మనస్సు మీద దాని నుంచి ప్రభావం గుర్తించబడడంతో దాని ప్రాచుర్యం పెరుగుతూనే ఉంది.



బ్లాక్‌టీని బాగా మిళితం చేసి బెడతారు. గ్రీన్‌టీని కొద్దిగా ఆవిరిలో ఉడికించి ఎండ బెడతారు. గ్రీన్‌టీ తీసుకోవడం ఆరోగ్యానికి అన్ని విధాలా ఉపయోగకరం అని చెబుతున్నారు.

టీలో ఉన్న కఫైన అనే ఉత్ప్రేరకం శరీరానికి హాని చేస్తుందనే భయం లేకపోలేదు. అయితే, కప్పు టీలో ఉన్న కఫైన, అదే కప్పు కాఫీలో ఉండే కఫైనలో మూడోవంతు మాత్రమే అన్న వాస్తవం కాస్త ఊరట కలిగించే విషయం.

మన దేశం క్విజ్

పరిశ్రమలు



1. భారతదేశానికి 'సముద్ర మార్గం' కనుగొన్నది ఎవరు?
ఎ) మార్కోపోలో
బి) హ్యూయన్ త్సాంగ్
సీ) వాస్కోడాగామా
డి) క్రిస్టోఫర్ కొలంబస్



2. బ్యాంకుల జాతీయీకరణ ఏ సంవత్సరంలో జరిగింది?
ఎ) 1952 బి) 1964
సీ) 1969 డి) 1975

3. మనదేశం ఏ ఉత్పత్తిలో ప్రపంచంలోనే ప్రథమ స్థానం అలంకరిస్తోంది?
ఎ) బంగారం బి) వరి
సి) మైకా డి) ఉక్కు





4. భారత ప్రభుత్వ కరెన్సీనోట్లు ముద్రించే సెక్యూరిటీ ప్రెస్ ఎక్కడ ఉంది?
ఎ) పూణే బి) కొలకత
సీ) గ్వాలియర్ డి) నాశిక్

(సమాధానాలు 70వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని,
చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా?
రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



TAJY PRASAD



SOURA

వ్యాఖ్యలను కాంపిటీషన పోస్టుకార్డుపైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు ఫిబ్రవరి 2005 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్సఆఫెసిర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

అభినందనలు

అక్టోబర్ నెల పోటీ ఫలితాలు

కె. శ్రీరమ్య
D/o. కె. సుబ్రహ్మణ్యం
1-4-210/146 నేతాజీనగర్
ఇసీఐఎల్ పోస్టు, హైదరాబాద్ 500 062.

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫోటో : పిచ్చదనానికి పిట్టం!
రెండవ ఫోటో : పరిశుభ్రత మన చుట్టం!!

సమాధానాలు

ఎ) వాస్కొడాగామా (1478)

బి) 1969

సి) మైకా

డి) మహారాష్ట్రలోని నాశిక్

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : B. Viswanatha Reddi (Viswam)

CHANDAMAMA (Telugu) **DECEMBER 2004**
Regd No. TN/PMG(CCR)-590/03-05
Regd. with Registrar of Newspaper for India No. 1114/57
Licensed to post without prepayment No. 373/03-05 Foreign - WPP. No. 374/03-05

జలమార్గాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం!

వీణ మామయ్య రాంపూర్‌లో ఉంటున్నాడు. రాంపూర్ నదీ తీరంలో ఉన్న చిన్న పట్టణం. ఆ నది కారణంగానే వీణ మామయ్య ఊరు వెళ్ళడానికి ఉవ్విళ్ళూరేది. మామయ్య ఇల్లు చేరగానే మామయ్య పిల్లలు, ఇరుగు పొరుగు పిల్లలతో కలిసి నదీ తీరానికి ఆడుకోవడానికి బయలుదేరేది.

అయితే, ఒకసారి రెండేళ్ళ తరవాత ఆ పట్టణం వెళ్ళిన వీణ తీవ్రమైన ఆశాభంగానికీ, ఆవేదనకూ గురయింది. నదీ తీరంలో ఆడుకోవడానికి వీలుకాదని చెప్పారు.



రాంపూర్‌లో వస్త్రాల తయారీకి ఒక ఫ్యాక్టరీ నెలకొల్పడంతో నదికి బాధలు మొదలయ్యాయని వీణ మామయ్య చెప్పాడు. ఆ నదిలో స్నానం చేసువారికి దురద, గజ్జి,తామర అంటూ రకరకాల చర్మవ్యాధులు రాసాగాయి. పట్టణ ప్రజలలో ఉబ్బసంలాంటి వివిధ శ్వాసకోశ వ్యాధులు ఎక్కువయ్యాయి.

"ఈ అందమైన పట్టణానికి ఈ దుర్గతి ఎలా పట్టింది మామయ్యా?" అని అడిగింది వీణ బాధగా.


"ఫ్యాక్టరీ నుంచి వెలువడే మాలిన్యాలను నదిలోకి వదలడం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది. జలకాలుష్యం మహాభయంకరమైనది వీణా!" అని వివరించాడు మామయ్య.

"అవును, అది నిజమే. దీనిని అదుపుచేయడానికి మనం మనవంతు ఏం చెయ్యాలో చెప్పు మామయ్యా?" అని అడిగింది వీణ.

"ఎంతో చేయవచ్చు వీణా. ఇంట్లో పోగయ్యే చెత్తా చెదారాన్ని, ఉపయోగించిన వస్తువులనూ వీధిలోని డ్రైనేజీలోకి వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అవి రకరకాల వ్యాధిక్రిములను పుట్టిస్తాయన్న విషయం మరిచి పోకూడదు. నదీ మార్గాలను శుభ్రంగా ఉంచుకోవడానికి మనం పాటుపడాలి," అన్నాడు మామయ్య.

"ఆలోచించడానికి ఎన్నో మంచి విషయాలు చెప్పావు మామయ్యా. ఈ క్షణం నుంచి జలకాలుష్యాన్ని అరికట్టడానికి నావంతు కృషిని తప్పక చేస్తాను," అన్నది వీణ దృఢనిశ్చయంతో మిలమిల మెరిసే కళ్ళు తిప్పుతూ.

Let's paint a better world



Let's not pollute water





Dear Kids,
Write a slogan on the subject and win prizes.

PETROLEUM CONSERVATION RESEARCH ASSOCIATION
10, Bhikaiji Cama Place, New Delhi-110066
E-mail: pcra@pcra.org Website: www.pcra.org